


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం 19-08-2022 సంపుటి : 04 సంచిక : 04 పేజీలు : 4 వెల : రూ 3-00


## ఏపీలో వారికి జగన్ సర్కార్ శుభవార్త..



నిధుల విడుదలపై క్లారిటీ వచ్చింది. ఈ నెల 23న ముహూర్తం.. పెడనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతుల మీదుగా డబ్బులు అకౌంట్‌లో జమ చేస్తారు.ఏపీలో సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది జగన్ సర్కార్. గత మూడేళ్లగా ఈ పథకాలను అమలు చేస్తున్నారు.. కరోనా వంటి కష్టకాలంలో కూడా వెనకడుగు వేయలేదు. ఈ నెల

### ఒక్కో అకౌంట్‌లో రూ.24 వేలు, ఎప్పుడంటే!

23న వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం కింద అకౌంట్‌లలో డబ్బులు జమ చేయనుంది. కృష్ణా జిల్లా పెడనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటిస్తారు. సీఎం బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నారు. ఈ పథకానికి సంబంధించి నేతన్నల నుంచి దరఖాస్తులు స్వీకరించి.. అర్హులను గుర్తించి, వారి జాబితాలను సచివాలయాలకు పంపించారు. ప్రభుత్వం గత మూడేళ్లుగా సొంత మగ్గం ఉన్న బిలో పావర్టీ లైన్ (బీపీఎల్) కుటుంబాలకు చెందిన వారికి ఈ పథకం కింద ఏటా రూ. 24వేలు జమ చేస్తున్నారు. పెడన నియోజకవర్గం పరిధిలో 3,161 మంది వైఎస్ఆర్ నేతన్న నేస్తం లబ్ధిదారులు ఉన్నారు.కవివ ఉత్పత్తులు 100% స్వచ్ఛమైన హిమాలయన్ శిలాజిత్‌రాష్ట్రంలో చేనేత నేత కార్మికులకు వారి చేనేత పనులను మెరుగుపరిచేందుకు ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం యొక్క లక్ష్యం. ఈ పథకం కింద, ప్రతి ఏటా సొంత మగ్గాలు ఉన్న నేత కార్మికుల బ్యాంకు ఖాతాలకు రూ. 24,000 నేరుగా జమ చేస్తున్నారు. ఐదేళ్లలో ప్రతి లబ్ధిదారుడు రూ .1.2 లక్షల మొత్తం సహాయాన్ని అందుకుంటారు. ఈ పథకం కింద, దరఖాస్తుదారు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తిగా ఉండాలి. దరఖాస్తుదారుడు వైఎస్ఆర్ నేథన్న నేస్తం పథకానికి దరఖాస్తు చేసుకోవాలనుకుంటే.. అతను / ఆమె తప్పనిసరిగా వృత్తిపరంగా చేనేత నేతగా ఉండాలి.

## నాడు గ్రాఫిక్స్‌లో అమరావతి.. నేడు వైసీపీ నేతల వీడియోలు.. మంత్రి వేణుగోపాల్ ఫైర్

తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుపై మంత్రి వేణుగోపాల్ తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. చంద్రబాబు కొత్త ముసుగు వేసుకొని ప్రజల్లోకి వస్తున్నారని.. దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.



తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి వేణుగోపాల్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజధాని అమరావతి పేరుతో గ్రాఫిక్స్ సృష్టించారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై గ్రాఫిక్స్ వీడియోలు చేయిస్తున్నారని ఫైరయ్యారు.హిందూపురం వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ వీడియో వ్యవహారంపై మంత్రి వేణుగోపాల్ ఘాటుగా స్పందించారు. ఈ వ్యవహారానికి సంబంధించి నాలుగు రోజుల్లో నిజాలు బయటకు వస్తాయని వెల్లడించారు. ఆ గ్రాఫిక్స్ చేసింది ఎవరో బయటపడుతుందన్నారని ధీమా వ్యక్తం చేశారు.అలాగే, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై మంత్రి వేణు మండిపడ్డారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం కుటుంబాన్ని హింసించినప్పుడు పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. కాపులకు రిజర్వేషన్లు ఇస్తానని చెప్పి మాట తప్పి.. నాడు తుని అల్లర్లుకు కారకుడైన చందబాబుతో పవన్ కళ్యాణ్ జత కడుతుండటం దారుణమన్నారు.ఇక, చంద్రబాబు విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి వేణుగోపాల్ సూచించారు. చంద్రబాబు మరో ముసుగు వేసుకుని మోసగించడానికి వస్తున్నారన్నారు. ఈ విషయంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో కొత్తగా ఏర్పడిన ఆరు జిల్లాల ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

## కాబూల్ మదర్సాలో భారీ పేలుడు..

### 20 మంది దుర్మరణం



కాబూల్: అఫ్గానిస్థాన్ రాజధాని కాబుల్‌లో (ఐజీఎబీశ్రీ) దారుణం చోటుచేసుకుంది. నగరంలోని ఖైర్ ఖానా ప్రాంతంలో ఉన్న ఓ మసీదులో (ఓనీబనబీవ) ప్రార్థనలు జరుగుతుండగా భారీ పేలుడు సంభవించింది. దీంతో మసీదు ఇమామ్ సహా 20 మంది మరణించారు. కనీసం 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు.బుధవారం సాయంత్రం మసీదులో ప్రార్థనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అక్కడ ఒక్కసారిగా భారీ పేలుడు శబ్దం వినిపించిందని, పేలుడు ధాటికి సమీపంలో ఉన్న భవనాల కిటికీలు ధ్వంసమైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇప్పటివరకు పేలుళ్లకు బాధ్యత విహిస్తూ ఏ సంస్థా ప్రకటించలేదని వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని కాబూల్ పోలీస్ అధికార ప్రతినిధి ఖలీద్ జద్రాన్ చెప్పారు.

## ఏపీ ప్రభుత్వం మరో రూ.వెయ్యి కోట్ల అప్పు



అమరావతి: రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ద్వారా రాష్ట్రప్రభుత్వం మరో రూ.వెయ్యి కోట్ల రుణం తీసుకుంది. సెక్యూరిటీ వేలం ద్వారా రూ.500 కోట్ల చొప్పున రెండు లాట్ల సెక్యూరిటీలను వేలం వేశారు.13 ఏళ్ల కాలపరిమితితో 7.72శాతం వడ్డీకి ఈ సెక్యూరిటీల వేలం నిర్వహించారు. దీని ద్వారా ఏపీ ప్రభుత్వం రూ.1000కోట్లు రుణం పొందినట్టు ఆర్‌బీఐ వెల్లడించింది. సెక్యూరిటీల వేలం ద్వారా జులై 21వరకు రూ.21,500 కోట్ల రుణాన్ని ఏపీ ప్రభుత్వం పొందింది. ఇప్పటికే ఎఫ్ఆర్‌బీఎం చట్టం ప్రకారం కొద్దిపాటి వెసులుబాటు మాత్రమే మిగిలి ఉంది. ఆరు నెలలు గడవక ముందే రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం చట్టం ద్వారా కేంద్రం అనుమతించిన మొత్తంలో భారీగా రుణం తీసుకుంది. రిజర్వు బ్యాంకు ప్రతి మంగళవారం నిర్వహించే సెక్యూరిటీల వేలంలో పాల్గొని ఈ మొత్తం రుణం తీసుకుంది.

## ఎంపీ మాధవ్ వీడియోపై తప్పుడు నివేదికతో ప్రచారం : ఏపీ సీఐడీ చీఫ్ సునీల్ కుమార్





అమరావతి: ఎంపీ గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియోను థర్డ్ పర్సన్ ఎవరో షూట్ చేసి పంపడంతో వైరల్‌గా మారిందని ఏపీ సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ వెల్లడించారు. ఆ వీడియో ఇద్దరి మధ్య జరిగిన వీడియో కాల్ అని చెప్పారు. కొందరు అమెరికాలోని ఓ ల్యాబ్‌లో థర్డ్ పర్సన్ షూట్ చేసిన వీడియోను పంపించి నివేదిక పొందారని, ఓ ప్రైవేట్ ల్యాబ్ ఇచ్చిన నివేదికకు ఎలాంటి ప్రామాణికత లేదని, ఆథెంటిక్ కూడా కాదని, విలువైంది కూడా కాదని, ఆమోదయోగ్యం కూడా కాదని స్పష్టం చేశారు. గురువారం ఉదయం ఆయన అమరావతిలోని ఏపీ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు.అమెరికలోని ప్రైవేట్ ల్యాబ్ ఇచ్చినట్లుగా చెప్తున్న నివేదిక ఒరిజినల్ కాదని, ఫేక్ అని సదరు ల్యాబ్ అధికారులే వెల్లడించారని సునీల్ కుమార్ చెప్పారు. కొందరు బయటపెట్టిన అమెరికన్ ల్యాబ్ నివేదికను పరిశీలించి అదే ల్యాబ్ ఇచ్చి ందేనా సర్టిఫై చేయాలని ప్రభుత్వం సూచనల మేరకు సదరు ల్యాబ్‌ను కోరిన మీదట మాకు అది ఫేక్ అని ల్యాబ్ అధికారులు మెయిల్ ద్వారా సమాధానమి చ్చినట్లు తెలిపారు. తన పేరుతో ఎవరో ఫేక్ రిపోర్ట్ ఇచ్చారని ల్యాబ్‌కు చెందిన జిమ్ చెప్పారన్నా రు. మనం కూడా ఏదైనా వీడియో తీసి ల్యాబ్‌కు పంపి ఇది ఒరిజినలేనా అని అడిగితే.. మనం పంపింది ఒరిజనలే అని సమాధానమిస్తారని, అనంతపురం ఎస్పీ ఫకీరప్ప చెప్పింది కూడా అదేనని గుర్తుచేశారు.ఎంపీ గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియోకు సంబంధించి వాస్తవాలను మీడియా ద్వారా ప్రజల ముందు ఉంచేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ చెప్పారు. నివేదికను మార్ఫింగ్ చేసి ప్రచారం చేసినందున కొన్ని ఐటీ, ఐపీసీ సెక్షన్ల కింద నేరాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించడం జరిగిందని తెలిపారు. త్వరలో దీనిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఫేక్ వీడియోనుగానీ, ఫేక్ డాక్యుమెంట్‌నుగానీ సర్క్యులేట్ చేయడం నేరమని, ఈ వీడియో విషయంలో ఎవరెవరు ప్రచారం చేపట్టారో వారిపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయన్నారు.

## 'చంద్రబాబుకు దేవుడు అసలు సిగ్గు పెట్టలేదా?'

### మాజీ మంత్రి పేర్ని నాని

అమరావతి: రాజకీయాల కోసం ఎంతకైనా దిగజారే వ్యక్తి చంద్రబాబు అని మాజీ మంత్రి పేర్ని నాని నిప్పులు చెరిగారు. గురువారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, నిత్యం అసత్యం ప్రచారం చేయడమే చంద్రబాబు పని అని దుయ్యబట్టారు. "రాజకీయ లబ్ధి కోసం నిత్యం దుష్ప్రచారం చేస్తున్నారు. ఎల్లో మీడియాతో కలిసి కుట్రలకు తెరలేపుతున్నారు. ఫేక్ వీడియోలను సృష్టించి దుష్ప్రచారం చేస్తున్నారు. అశ్లీలాన్ని కూడా తన రాజకీయం కోసం వాడుకునే వ్యక్తి చంద్రబాబు. ఇంత దిగజారాల్సిన అవసరం ఏమైనా ఉందా..?. చంద్రబాబుకు దేవుడు అసలు సిగ్గు పెట్టినట్లు లేదు. వ్యవస్థలను తన అవసరాలకు వాడుకునే వ్యక్తి



చంద్రబాబు.. తన ఎల్లో మీడియాతో అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. అమెరికా సంస్థలను కూడా దిగజారుడు రాజకీయాల్లోకి లాగుతున్నారు. అమెరికా సంస్థ ఇచ్చిందని ఫేక్ సర్టిఫికేట్ ప్రచారం చేశారు. టీడీపీ బరి తెగింపునకు ఎల్లో మీడియా కూడా తోడైంది" అని పేర్ని నాని మండిపడ్డారు.సీఎం జగన్ రాజకీయాల్లో ఆదర్శంగా ఉంటున్నారు. చంద్రబాబు రాజకీయంగా ఎంతకైనా దిగజారతారు. గోరంట్ల మాధవ్‌పై ఇలాంటి ప్రచారం ఎందుకు చేస్తున్నారు?. పోతిన ప్రసాద్ ఎవరో టీడీపీ నేతలు చెప్పాలి. వైఎస్సార్‌సీపీపై బురద చల్లేందుకు చేసిన ప్రయత్నం కాదా?. అమెరికా సంస్థ పేరుతో ఫేక్ సర్టిఫికేట్ సృష్టించింది నిజం కాదా?. తప్పుడు ప్రచారం చేసిన వారిపై ఫిర్యాదు చేస్తాం. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని" పేర్ని నాని తెలిపారు.

## టీడీపీ మరో కుట్ర.. ఆ ప్రచారం నమ్మొద్దు

### మాజీ మంత్రి కొడాలి నాని

హైదరాబాద్: టీడీపీ నేతలు ప్రతీరోజూ ఏదో ఒక కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి కొడాలి నాని మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కుల, మతాల పేరుతో చంద్రబాబు చిచ్చు పెట్టాలని చూస్తున్నారు. ఆయనకు తోడు ఎల్లోమీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. "గోరంట్ల మాధవ్‌పై ఫేక్ వీడియో ప్రచారం చేశారు. ఫోరెన్సిక్ రిపోర్ట్ అంటూ మరో కుట్ర చేశారు. గోరంట్ల వీడియోపై ఎవరూ ఫిర్యాదు చేయలేదు. ఫేక్ వీడియోతో పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారు. ప్రభుత్వంపై బురద చల్లేందుకే టీడీపీ ప్రయత్నం చేస్తోందని" కొడాలి నాని మండిపడ్డారు."వీడియో మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశారు.



ఫేక్ డాక్యుమెంట్‌ను సృష్టించి దుష్ప్రచారానికి తెరలేపారు. మహిళలను అడ్డుపెట్టుకుని నీచ రాజకీయాలు చేస్తున్నారు. చంద్రబాబు రాజకీయంగా దిగజారిపోయారు. తప్పుడు ప్రచారం చేస్తున్న టీడీపీకి ప్రజలు మళ్లీ బుద్ధి చెబుతారు. తన రాజకీయాల కోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారిపోతారు. ఓ జిల్లాకు బిఆర్ అంబేద్కర్ పేరు పెడితే తప్పేముంది. పవన్ కల్యాణ్ రెండు చోట్లా ఓడిపోయినా బుద్ధి రాలేదు. పవన్.. చంద్రబాబుకు భజన చేస్తున్నారు. టీడీపీ, ఎల్లో మీడియా తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని" కొడాలి నాని అన్నారు.

## బీజేపీ నేత షానవాజ్ హుసేన్‌పై లైంగిక దాడి కేసు

### హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టులో సవాల్



న్యూఢిల్లీ : 2018 లైంగిక దాడి కేసులో బీజేపీ నేత షానవాజ్ హుసేన్‌పై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని ఢిల్లీ హైకోర్టు పోలీసులు ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ షానవాజ్ హుసేన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎఫ్ఐఆర్ నమోదైతే తమ పిటిషన్ చెల్లుబాటు కాదని, షానవాజ్ హుసేన్‌కు 30 ఏండ్ల రాజకీయ అనుభవం ఉందని, దీంతో ఆయన ప్రతిష్ట దెబ్బతింటుందని హుసేన్ తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు.ఈ వ్యవహారంపై వచ్చే వారం సుప్రీంకోర్టు విచారణ చేపడుతుందని సీజేఐ స్పష్టం చేశారు. అంతకుముందు షానవాజ్ హుసేన్ అభ్యర్థనను తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు 2018 లైంగిక దాడి కేసులో ఆయనపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. మూడు నెలల్లో దర్యాప్తు పూర్తి చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.వాస్తవాలను పరిశీలించిన మీదట ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు పోలీసులు విముఖత చూపినట్టు స్పష్టమవుతోందని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. ఢిల్లీకి చెందిన మహిళ జనవరి 2018లో హుసేన్‌పై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని కోరుతూ దిగువ కోర్టులో పిటిషన్ వేశారు. బీజేపీ నేత హుసేన్ తనపై లైంగిక దాడికి పాల్పడి తనను చంపుతానని బెదిరించాడని ఆమె ఆరోపిస్తున్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 19-08-2022

## క్రియాశీలకంగా మారుతున్న న్యాయవ్యవస్థ

ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలుగా ఉన్న వ్యవస్థలు కుమ్మక్కై దేశాన్ని వక్రమార్గం పట్టిస్తున్నాయి. బాధ్యత వహించాల్సిన పాలకులు, అధికారులు భాగస్వాములుగా మారుతున్నారు. ఇందులో రాజకీయ నేతలది మొదటి స్థానం. దర్యాప్తు సంస్థలది రెండో స్థానం. నిన్నామొన్నటివరకూ చూసీ చూడనట్లు వ్యవహరించిన సర్వోన్నత న్యాయస్తానం కొరడా ఝుళిపిస్తానంటూ హెచ్చరిస్తోంది. చాలా కాలంగా ప్రభుత్వాలు కోర్టు తీర్పులను చిత్తశుద్ధితో అమలు చేయడం లేదు. సాకులు వెదుకుతున్నాయి. కోర్టుల విచారణలను ఆలస్యం చేయడం, అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందచేయకుండా నాన్చడం వంటి చర్యల ద్వారా న్యాయప్రక్రియకు ప్రభుత్వ యంత్రాంగాలే అడ్డుతగులుతున్నాయి. విచారణ సంస్థల వ్యవహార శైలిని, ప్రభుత్వాల తీరును సుప్రీం కోర్టు అభిశంసిస్తూ ఘాటు వ్యాఖ్యలే చేస్తోంది. యంత్రాంగం సహాయ నిరాకరణ నేపథ్యంలో సుప్రీం కోర్టు దేశంలో న్యాయం కోసం ఒంటరి పోరాటమే చేస్తున్నట్లు కనిపిస్తోంది. అధికారంలో ఎవరు ఉన్నప్పటికీ న్యాయవ్యవస్థను ప్రభావితం చేయడానికి తమ వంతు ప్రయత్నం చేస్తూనే ఉంటారు. రకరకాలుగా ప్రలోభాలు పెడుతుంటారు. ఇందిరా గాంధీ కాలం నుంచే ఇది అలవాటుగా మారింది. ప్రభుత్వ ఉద్దేశాలను గ్రహించి తదనుగుణంగా న్యాయాన్ని వేగవంతం చేయగలిగిన వారు ఆశ్రితుల జాబితాలో ఉంటుంటారు. పదవీ విరమణ తర్వాత కూడా ఉన్నత పదవులు దక్కుతుంటాయి. అయితే తాజాగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత కేంద్రానికి చుక్కలు చూపిస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా తనకు దఖలైన అధికారాలతో కేంద్రం ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేసే ప్రయత్నాలు చేస్తున్నారు. సీబీఐ ను చెప్పుచేతల్లో పెట్టుకుంటున్న కేంద్రం దానికి డైరెక్టర్ నియామకం లో తనకు నచ్చిన వారికి పట్టం గట్టాలని ఇటీవల ప్రయత్నం చేసింది. అయితే పదవీ విరమణ కు కనీసం ఆరునెలల వ్యవధి తక్కువ ఉండకూడదు. ఆ నిబంధనలు ఎత్తి చూపించి చీఫ్ జస్టిస్ ప్రభుత్వ ఉద్దేశానికి గండి కొట్టారు. అలాగే కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణలకు సంబంధించి సకాలంలో సరైన సమాచారం ఇవ్వడం లేదన్న అంశాన్ని తీవ్రంగా తీసుకుంటూ హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వం తరఫున న్యాయాధికారి క్షమాపణ చెప్పుకోవాల్సి వచ్చింది. రాజకీయ ఆశ్రితులు ఉన్న కేసుల్లో ప్రభుత్వ దర్యాప్తులు నత్తనడకన సాగుతుంటాయి. అందుకు విచారణ సంస్థలు సహకరిస్తుంటాయి. సుప్రీంకోర్టు ఈ విషయంలో సీరియస్ అవుతుండటంతో గాడిన పడటానికి ఆస్కారం ఏర్పడుతోంది. పాలిటిక్స్ లో ఉన్న వాళ్లు ఆడింది ఆట, పాడింది పాటగా చెలాయిస్తుంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నచ్చినట్లు కేసులు ఎత్తి వేయించుకుంటుంటారు. దీనికి చెక్ పెడుతూ ప్రజాప్రతినిధులపై కేసుల ఎత్తవేతకు హైకోర్టు అనుమతి అవసరమని సుప్రీం కోర్టు నిర్దేశించింది. ఇది ఒక రకంగా ప్రభుత్వాల ఇష్టారాజ్యానికి లక్ష్మణ రేఖ గీయడమే. అదే విదంగా ఏడాది లోపు ప్రజాప్రతినిధులపై కేసులను కొలిక్కి తేవాలని హైకోర్టులకు గతంలోనే సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చింది. వివిధ రకాల కేసుల్లో పాత్ర ఉన్న వారిని అభ్యర్థులుగా నిలుపుతూ పార్టీలు రాజకీయం చేస్తున్నాయి. గెలుపు అవకాశాలనే పరిగణనలోకి తీసుకుంటూ రాజకీయాలను కలుషితం చేస్తున్నాయి. కనీసం తాము ఎన్నుకుంటున్న ప్రతినిధులపై ఉన్న కేసుల వివరాలను ప్రజల దృష్టిలో పెట్టడం లేదు. ఎన్నికలలో పోటీ పడుతున్న అభ్యర్థుల పూర్తి వివరాలు ప్రచురించాలని గతంలోనే సుప్రీం కోర్టు ఆదేశాలున్నాయి. కానీ వాటిని పార్టీలు పూర్తి స్థాయిలో పట్టించుకోవడం లేదు. బిహార్ లో ఈరకంగా నిర్లక్ష్యం వహించినందుకు బీజేపీ, కాంగ్రెసు, సీపీఎం సహా ఎనిమిది పార్టీలకు జరిమానా విధించింది సుప్రీం కోర్టు. అంతేకాకుండా భవిష్యత్తులో ఇదే తీరు పునరావృతమైతే ఆయా పార్టీల ఎన్నికల చిహ్నాలు రద్దు చేయడానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. పార్టీలకు ఇది కఠినమైన హెచ్చరికే. భారత రాజకీయ వ్యవస్థలో ఏదైనా సాధ్యమనే భావన ఏర్పడింది. దేశంలో నలభై శాతం ఎమ్మెల్యేలు, ఎంపీలపై క్రిమినల్ కేసులున్నాయి. అందులో కనీసం 15 శాతం మందిపై తీవ్రమైన నేరారోపణలున్నాయి. అయినా వారి కేసులకు పురోగతి ఉండటం లేదు. కోర్టుల్లో ఏళ్లతరబడి ఎటూ తేలడం లేదు. న్యాయ విచారణకు దర్యాప్తు సంస్థలు సహకరించడం లేదు. ఆ మేరకు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలను, యంత్రాంగాన్ని మేనేజ్ చేయగలుగుతున్నారు. అధికారంలో ఉన్న పార్టీలకు ఎమ్మెల్యేలు, ఎంపీల మద్దతు అనివార్యం. దాంతో ఉద్దేశపూర్వకంగానే దర్యాప్తు సంస్థల పనిని మందగింప చేస్తున్నారు. నేరగాళ్లు, అక్రమార్కులు అందలం ఎక్కుతున్నారు. ఇటువంటి దుస్థితిలో దేశంలో న్యాయవ్యవస్థ ఒక్కటే ఆశాకిరణంగా కనిపిస్తోంది. ఆ వ్యవస్తలోనూ అనేక రకాల లోపాలున్నాయి. అయినా మిగిలిన రాజకీయ, పాలన యంత్రాంగాలతో పోల్చుకుంటే ఎంతో కొంత రుజువర్తన కారణంగానే ప్రజా విశ్వాసం పొందగలుగుతోంది. న్యాయవ్యవస్థ కూడా ప్రమాణాలు కోల్పోతే దేశంలో అరాచకత్వం ప్రబలిపోతుంది. ప్రజలలో రాజ్యంపై నమ్మకం సడలిపోతుంది. అది దేశానికి ప్రమాదకరం. అటువంటి పరిస్థితులు ఏర్పడకుండా పాలకులను గాడిలో పెట్టేందుకు న్యాయవ్యవస్థ ఒంటరి పోరాటం చేయడం ఎంతైనా ఆహ్వానించదగిన పరిణామమే.

# బొత్స దెబ్బతో ఎమ్మెల్యే బేజార్

శ్రీకాకుళం, ఆగస్టు 18,ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పాలవలస కుటుంబానిది ప్రత్యేక స్థానం. పాలకొండ డివిజన్‌తోపాటు తూర్పుకాపు సామాజికవర్గం ప్రభావం ఉన్న నియోజకవర్గాల్లో వాళ్లదే శాసనం. ఆ ఇంటిలో ప్రతిఒక్కరూ ఏదో ఒక పదవి చేపడతారు. తాజాగా పాలవలస విక్రాంత్ ఎమ్మెల్సీ అయితే.. ఆయన సోదరి రెడ్డి శాంతి పాతపట్నం ఎమ్మెల్యే. రాజాం, పాలకొండ, పాతపట్నం నియోజకవర్గాల్లో గట్టి పట్టు ఉంది. ఆమదాలవలస, ఎచ్చెర్లలో అనుచరగణం ఉంది. విక్రాంత్ తండ్రి రాజశేఖర్ వయోభారంతో రాజకీయాలకు దూరంగా ఉండటం.. వారసులు ఆ స్థాయిలో ప్రభావం చూపకపోవడంతో సీన్ రివర్స్ అవుతోందట.జిల్లాల పునర్విభజన తర్వాత పాలవలస కుటుంబ ఆధిపత్యానికి గండిపడినట్టు చెబుతున్నారు. ఒకప్పుడు పాలవలస కుటుంబం గీసిన గీత దాటని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు.. పాలకొండ ఎమ్మెల్యే కళావతిలు ప్రస్తుతం.. వాళ్ల మాటను లెక్క చేయడం లేదట. పాతపట్నం శ్రీకాకుళం జిల్లాలో కొనసాగుతుండగా.. రాజాం విజయనగరం జిల్లాలోనూ.. పాలకొండ మన్యం జిల్లాలోనూ కలిసిపోయాయి. పట్టున్న ప్రాంతాలు మూడు జిల్లాల్లోకి వెళ్లిపోవడంతో అక్కడి ఎమ్మెల్యేలు కూడా టోన్ మార్చేశారట. కొత్త శిబిరాల వంచన చేరినట్టు తెలుస్తోంది.ఎమ్మెల్యేలు కంబాల జోగులు, కళావతి ఇద్దరూ మంత్రి బొత్స సత్యనారాయణ కోటరీలో కలిసిపోయారట. విజయనగరం, మన్యం జిల్లాల్లో పూర్తి ఆధిపత్యం చెలయించే బొత్స ఎత్తుగడల ముందు ఎమ్మెల్సీ విక్రాంత్ వ్యూహాలు తేలిపోతున్నాయట. పాలవలస ఫ్యామిలీ ఆధిపత్యం తెలిసిన బొత్స జిల్లా విభజన జరగ్గానే రాజకీయంగా ఏం జరగాలో తేల్చి చెప్పేశారట. గ్రూపులు లేకుండా.. ఒకరి నియోజకవర్గంలో వేరొకరు వేలు, కాలు పెట్టకుండా ఉండాలని బొత్స సూచించినట్టు ప్రచారం జరుగుతోంది. దాంతో జోగులు, కళావతిలకు కొత్త రెక్కలు వచ్చినట్టు అయ్యిందట. గతం కంటే కాస్త భిన్నంగా ఇద్దరు ఎమ్మెల్యేలు కనిపిస్తున్నారట. గడప గడప కార్యక్రమంలో పాలవలస నీడ పడకుండా జాగ్రత్త పడుతున్నారట. దాంతో జిల్లా వైసీపీలో కొత్త ఈక్వేషన్లపై చర్చ జరుగుతోంది. సొంతంగా ఓ ఎమ్మెల్యే నిర్ణయాలు తీసుకుంటే ఎలా ఉంటుందో వాళ్లు ఆస్వాదిస్తున్నారట. జిల్లాలో విభజనలో ఇంకేదో జరుగుతుంది అనుకుంటే తమకు స్వేచ్ఛ లభించిందన్న ఆనందం వారిలో కనిపిస్తోందట.ఎమ్మెల్యేలు ఫ్లేట్ ఫిరాయించడంతో.. పాలవలస కుటుంబం తదుపరి స్టెప్ ఏంటన్నది ఆసక్తిగా మారింది. ఒకప్పుడు పాలవలస రాజశేఖరంలా వారసులు రాజకీయాలు చేయలేకపోతున్నారని.. అందుకే వారి ఎత్తుగడలకు రీసౌండ్ ఎక్కువైందని చెవులు కొరుక్కుంటున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్సీతోపాటు ఎమ్మెల్యేలు బయట పడకపోయినా.. కలిసి ఉన్న నాయకులు వైరివర్గాలుగా మారిపోయినట్టు పరిస్థితులు.. పరిణామాల ద్వారా కేడర్ అర్థం చేసుకుంటోంది. ఎమ్మెల్యేలు మనసు మార్చుకున్నప్పటికీ.. పాలకొండ.. రాజాం నియోజకవర్గాల్లో పాలవలస అనుచరులు మనోగతం ఎలా ఉందన్నది అంతుచిక్కడం లేదట. కేడర్ ఇంకా విక్రాంత్‌తో టచ్‌లో ఉంటే.. ఎమ్మెల్యేలకు ఇబ్బందేనని కొందరి వాదన. అలా కాకుండా ఎమ్మెల్యేలతోనే కేడర్ ఉంటే ఆ రెండు చోట్ల పాలవలస కుటుంబానికి కనెక్షన్ కట్ అయినట్టేనని అభిప్రాయపడుతున్నారట.

# బ్రాండెడ్ లిక్కర్ అడిగితే నో స్టాక్



గుంటూరు, ఆగస్టు 18,పల్నాడు జిల్లాలో బ్రాండెడ్ లిక్కర్ అడిగితే నో స్టాక్ అంటున్నారు. చీకటి పడితే చీప్ లిక్కర్ కూడా దొరకడం లేదట. ఇదేదో మద్యపాన నిషేధం దిశగా సర్కార్ వేస్తున్న అడుగులు అనుకుంటే పొరపడినట్లే. ఇంతకీ?పల్నాడులో కిక్కు కోసం మందుబాబు పడుతున్న పాట్లు ఏంటి?పల్నాడు జిల్లాలో చీకటి పడితే చాలు మందుబాబులకు చుక్కలు కనిపిస్తున్నాయి. రాత్రి 7 గంటలకే ప్రభుత్వ మద్యం దుకాణాల్ని మూసేస్తుండడంతో కిక్కు కోసం అగచాట్లు తప్పడం లేదు.పల్నాడులోని గురజాల, దాచేపల్లి, మాచర్ల, పిడుగురాళ్ల ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రాంతాల్లో రాత్రి 7 నుంచి 8 గంటల మధ్యలోనే ప్రభుత్వ మద్యం షాపులు మూత బడిపోతున్నాయట.సాయంత్రానికల్లా తమ పనులు ముగించుకుని? చుక్కేసి సేద తీరాలని భావించే వాళ్లకు నిజంగానే చుక్కలు కనిపిస్తున్నాయి. చివరికి బార్ అండ్ రెస్టారెంట్లకు వెళ్లి చేతి చమురు వదలించుకోవాల్సి వస్తోంది.ఇదంతా పక్కా ప్లాన్‌తోనే జరుగుతోంది. పల్నాడు ప్రాంతంలోని బార్ అండ్ రెస్టారెంట్లకు లైసెన్స్ తీసుకున్న వ్యాపారులు సిండికేటయ్యారు. భారీగా సొమ్ము చెల్లించి పర్మిషన్లు తీసుకోవడం వల్ల తమ పెట్టుబడిని రాబట్టుకునే పనిలో పడ్డారు. మందు బాబులంతా బార్ అండ్ రెస్టారెంట్లకే వచ్చి తాగేలా స్కెచ్చేశారు. రాత్రి పది గంటల వరకు వైన్ షాపులు నడిస్తే తమ దగ్గరకు ఎవరూ రారని గ్రహించి? ప్రభుత్వ మద్యం దుకాణాల్ని ఓ మూడు గంటలు ముందుగానే మూయించేస్తున్నారు. దీని కోసం స్థానికంగా పలుకుబడి గల రాజకీయ నాయకులు, పోలీసులు, ఎక్సైజ్ అధికారులతో ఒప్పందాలు కుర్చుకుంటున్నారు. అంతేకాదు? ప్రభుత్వ మద్యం షాపులకు వచ్చిన బ్రాండెడ్ లిక్కర్ మొత్తం బార్ అండ్ రెస్టారెంట్లకు తరలించేస్తున్నారు. మద్యం షాపుల్లో సూపర్వైజర్ల చేతులు తడిపి స్టాక్ మొత్తం పట్టుకుపోతున్నారు బార్‌ల నిర్వాహకులు.మరోవైపు పలనాడు వ్యాప్తంగా ఉన్న చిన్న చిన్న దాబాలు, రెస్టారెంట్లలో అమ్ముతున్న మద్యం కూడా తమ దగ్గరే కొనుగోలు చేయాలని హుకుం జారీ చేసింది లిక్కర్ మాఫియా. అంతేకాదు? ప్రభుత్వ మద్యం షాపుల నుంచి బ్రాండెడ్ లిక్కర్ మొత్తం కొనుగోలు చేసి? అక్కడ స్టాక్ లేకుండా చేస్తున్నారు. ఇలా బ్లాక్ చేసిన మద్యాన్ని అధిక ధరలకు రెస్టారెంట్లకు అమ్ముతున్నారట. కాదు కూడదంటూ బయటి నుంచి లిక్కర్ తెచ్చే డాబాలపై అధికారులతో దాడులు చేయించి కేసుల్లో ఇరికిస్తున్నారట. ఆఖరికి గ్రామాల్లోని బెల్ట్ షాపులను కూడా ఈ మాఫియాయే నడిపిస్తుందట. ప్రత్యేక లేబుళ్లు వేసి గ్రామాల్లో అధిక రేట్లకు మద్యం బాటిళ్లను అమ్ముతున్నారు.పలనాడు లిక్కర్ సిండికేట్‌లో రాజకీయ నాయకుల కూడా వాటాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. దీంతో చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కూడా మన కెందుకు ఈ పంచాయితీ అని చూసీచూడనట్టు వదిలేస్తున్నారనే టాక్ నడుస్తోంది

# జగన్ లో కనిపిస్తున్న నిర్వేదం

విజయవాడ, ఆగస్టు 18,జగన్ ఇపుడు ఒక రకమైన అద్వైత స్థితిలో ఉన్నారు. రాజకీయాల్లో వేదాంతానికి తావు లేదు కానీ జగన్ పరిస్థితి మాత్రం అలాగే ఉంది అంటున్నారు. ఆయనకు అసలు తత్వం పూర్తిగా బోధపడింది. తన దూకుడు పార్టీలోనే తప్ప పాలనలో పనిచేయదు అని జగన్ గ్రహించారు అంటున్నారు. జగన్ పార్టీలో ఎన్ని కఠోర నిర్ణయాలు తీసుకున్నా నోరు మెదిపేవాడే లేడు.. అడిగే వాళ్లే ఉండరు. ఎవరికి ఎంత కోపం ఉన్నా అణుచుకుని ఉండాల్సిందే. అదే పాలనలో అలా కుదరదు.. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత తప్పదు. అదే విధంగా తాను చెప్పినట్లుగా చకచకా పనులు కావడానికి కేంద్రంలోని బీజేపీ పెద్దలు తనకు నిజమైన మిత్రులు కాదన్న సత్యాన్ని కూడా జగన్ అవగతం చేసుకున్నారని అంటున్నారు. దాంతో జగన్ ఇపుడు ఏం జరగాలో అదే జరుగుతుంది అన్న నిర్వేదానికి వచ్చేసినట్లుగా చెబుతున్నారు.ఏపీలో రాజకీయం అంతా జగన్ ని గురి పెట్టి ఉంది. సాధారణంగా విపక్షాలు అధికార పక్షాన్ని టార్గెట్ చేయడం వేరు. జగన్ విషయం వేరు. జగన్ కి మొదటి నుంచి రాజకీయాలకు అతీతంగా శత్రువులు ఉన్నారు. వారు మరింతంగా పెరిగిపోతున్నారు కూడా. ఇక జగన్ మిత్రులుగా కూడా ఎవరినీ భావించరు. తన రాజకీయం ఏంటో తానేంటో అన్నట్లుగా ఉంటారు. అలాంటి జగన్ తన మనస్తత్వానికి భిన్నంగా బీజేపీతో మైత్రి నడిపారు. కేంద్రంలోని మోడీని బాగా కీర్తించారు. ఆయన తిరుపతి వచ్చినపుడు ఏకంగా కాళ్ళ మీద పడి నమస్కారం చేయాలని చూశారు.ఇన్ని చేసినా కూడా బీజేపీ ఆలోచనలు మారవు. వారు టైమ్ దొరికితే తమ టార్గెట్ ని ఠక్కున ఫినిష్ చేస్తారు. ఏపీలో కూడా ఇపుడు వారిది అదే చూపు, అదే వేట కూడా. ఏపీలో జగన్ కి గతం కంటే మద్దతు తగ్గిందని సర్వేలలో వస్తున్న నేపథ్యంలో ఆయన రాజకీయం ఏమైనా జరగవచ్చు అంటున్నారు. జగన్ బెయిల్ రద్దు పిటిషన్ ఒక వైపు కోర్టులో ఉంది. ఆ తీర్పు ఎలా వస్తుందో ఎవరికీ తెలియవు. మరో వైపు చూస్తే అక్రమాస్తుల కేసు జోరుగా సాగుతోంది. బహుశా వచ్చే ఏడాది దాని తీర్పు వెలువడవచ్చు అంటున్నారు.

ఇక చిన్నాన్న వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణ కొలిక్కి వస్తే ఆ కథ ఎటు మలుపు తిరుగుతుందో చూడాలి.ఇక ఏపీ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ఛిన్నాభిన్నం కావడం? ఇలా జగన్ కి చాలా తలనొప్పులు ఉన్నాయి. అయితే జగన్ ఒక్కటే భావిస్తున్నట్లుగా ఉంది. తనను పాల ముంచినా నీట ముంచినా ఒక్కటేనని ఆయన అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. కేసుల బెడద లేకుండా ఉంటే సజావుగా పాలన చేసుకుంటారు. లేకపోతే జైలుపాలు అయినా కూడా తనకు ఓకే అన్నట్లుగానే జగన్ ధోరణి ఉందని పార్టీ నేతల్లోనే చర్చ నడుస్తోంది. అది కూడా సానుభూతిని పెంచేదిగానే ఉంటుందని ఆయన అంచనా వేసుకుంటున్నట్లుగా చెబుతున్నారు

# ప్రభుత్వ పాఠశాలలో అంగన్ వాడీ

గుంటూరు, ఆగస్టు 18, ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాల విలీనానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కరోనా తరువాత సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బడులను ప్రారంభించడంతో ఈ పనులను మరింత వేగవంతం చేసింది. ప్రభుత్వ పాఠశాలలకు కిలోమీటరు దూరంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించాలని ఇప్పటికే ప్రభుత్వం స్త్రీ శిశుసంక్షేమ శాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు 3,793 అంగన్ వాడీ కేంద్రాలు స్కూళ్లకు దగ్గర్లో ఉన్నాయని గుర్తించారు. వీటిలో ముందుగా అద్దె భవనాల్లో ఉన్న కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల్లోకి తరలించాలని చెప్పడంతో వాటిని గుర్తించే పనిలో స్త్రీ శిశుసంక్షేమ శాఖ నిమగమైంది. ఈ అంగన్‌వాడీ కేంద్రాలన్నిటినీ పాఠశాలల్లోకి తరలించడం వల్ల కొన్నిచోట్ల గదులు చాలవని గుర్తించారు. దీంతో అదనపు గదులను నిర్మించేంత వరకూ అంగన్‌వాడీ కేంద్రాలను యథావిధిగా ఉన్నచోటే కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు కిలోమీటరు దూరంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను పాఠశాలల్లో విలీనం చేసి వాటిని ప్రీ ప్రైమరీ-1, ప్రీ ప్రైమరీ-2గా పేరు మార్చనున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు దూరంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్లుగా పేరు మార్చి వాటిలో కూడా ప్రీ ప్రైమరీ-1, ప్రీ ప్రైమరీ-2 తరగతులను నిర్వహించనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను విలీనం చేసిన తరువాత పాత పద్ధతిలోనే ఈ ప్రీ ప్రైమరీ 1, 2 తరగతులకు అంగన్‌వాడీ టీచర్లే పాఠాలను బోధించను న్నారు. నిర్వహణ బాధ్యతను స్త్రీ శిశు సంక్షేమ శాఖనే చూడనుంది. విలీనానికి ఎటువంటి ఇబ్బందీ లేకపో యినా కొన్నిచోట్ల గదులు చాలవని విద్యాశాఖ చెబుతోంది. దీంతో ఎక్కడెక్కడ ఎన్ని అదనపు గదులు అవసరం, నాడు-నేడులో ఇప్పటి వరకూ ఎన్ని గదులను నిర్మించారు? వంటి వివరాలను ప్రభుత్వం కోరినట్లు తెలు స్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇప్పటి వరకూ గర్భిణులు, బాలింతలు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ కింద తీసుకుంటున్న పౌష్టికాహారాన్ని కూడా ఇక మీదట స్కూళ్లకు వెళ్లే తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారునూతన విద్యావిధానంలో భాగంగా ఆరు రకాల పాఠశాలల ఏర్పాటు విధివిధానాలపై పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే కొన్ని నిర్ణయాలను విద్యాశాఖ తీసుకుంది. ప్రీ ప్రైమరీ-1 (పిపి1), ప్రీ ప్రైమ రీ-2 (పిపి2) తరగ తులు, ఉద్యోగులతో విద్యా శాఖకు సంబంధం ఉండదు. శిశు సంక్షేమ శాఖలో ఉంటాయని విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. వారికి కావాల్సిన బోధనా సామగ్రి మాత్రం విద్యాశాఖ అందిస్తుంది. అంగన్‌వాడీల్లోని పిపి-1, పిపి-2 తరగతుల బోధనను ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధికారులు పర్యవేక్షిస్తారు.

# నేతలతో ముందుకు ఎలా

విజయవాడ ఆగస్టు 18, ఓ వైపు చంద్రబాబు-పవన్ కల్యాణ్ లు?ఏ స్థాయిలో జగన్ ని టార్గెట్ చేసి రాజకీయం చేస్తున్నారో తెలిసిందే?ఎలాగైనా జగన్ ని సీఎం పీఠం నుంచి దించేయాలనే కసితో ఇద్దరు నేతలు పనిచేస్తున్నారు?ఇంకా చెప్పాలంటే కలిసికట్టుగా అధికారంలోకి రావడానికి ట్రై చేస్తున్నారు. ఆ ఇద్దరు నేతల టార్గెట్ ఇప్పుడు ఒకటే జగన్ ని అధికారానికి దూరం చేయడం. వారు ఆ దిశగానే పనిచేస్తున్నారు. వారి ఎత్తులతో వైసీపీకి చెక్ పెట్టాలని చూస్తున్నారు. అయితే నిదానంగా వారి రాజకీయం సక్సెస్ అయ్యేలా ఉంది.ఇలాంటి సమయంలో వైసీపీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి?మళ్ళీ జగన్ ని గెలిపించుకోవాలి. జగన్ ఎలాగో కష్టపడుతున్నారు?అదే బాటలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు?ఇంకా ఇతర ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు కష్టపడాలి. ఇక్కడ కార్యకర్తలని తప్పుబట్టడానికి ఏమి లేదు?వారు ఎప్పుడు పార్టీ కోసం కష్టపడుతూనే ఉంటారు. నేతలు తమని పట్టించుకున్న, పట్టించుకోకపోయినా సరే కార్యకర్తలు జగన్ కోసమే పనిచేస్తారు.కాబట్టి కార్యకర్తలతో ఇబ్బంది లేదు..కానీ నేతలతోనే ఇబ్బంది. చాలా మంది నేతలు పదవుల కోసమే పాకులాడే వారు ఉన్నారు. అలాంటి వారి వల్ల జగన్ కు పెద్దగా ఉపయోగం లేదు. ఒకవేళ జగన్ గాని అధికారంలో లేకుంటే?ఇంతమంది నేతలు జగన్ కు భజన చేస్తూ కనిపించే వారు కాదు. కేవలం అధికారంలో ఉండటం వల్లే కొందరు నేతలు ఇప్పుడు హడావిడి చేస్తున్నారు. అలాంటి నేతలని నమ్ముకుంటే జగన్ కే రిస్క్.అదే సమయంలో కార్యకర్తలకు జగన్ ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. చుట్టూ ఉన్న భజన నేతలని పక్కన పెట్టాలి. ఇక కొన్ని నియోజకవర్గాల్లో నేతల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది..ఇక కొందరు ఎమ్మెల్యేలపై ప్రజా వ్యతిరేకత ఎక్కువ ఉంది. ఇలాంటి వారి వల్ల కూడా డ్యామేజ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి సొంత పార్టీ వాళ్ళే జగన్ బలం తగ్గిస్తున్నారని చెప్పొచ్చు

# పెట్రోలియం వర్శిటీకి చకచకా అడుగులు


విశాఖపట్టణం ఆగస్టు 18, విశాఖపట్నం సమీపంలో సబ్బవరం వద్ద ఏర్పాటవుతున్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపీఈ) పనులకు ఆటంకం కలిగించడానికి వీల్లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్పష్టం చేసింది. జాతీయ ప్రాముఖ్యత దృష్ట్యా ఈ సంస్థ నిర్మాణాన్ని ఆపడం సాధ్యం కాదని తెలిపింది. ఈ సంస్థ ఏర్పాటు కోసం సేకరించిన భూమికి ప్రభుత్వం ఎకరానికి అందించే రూ.13 లక్షల పరిహారం చాలదంటూ 29 మంది పిటిషనర్లు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఆరేళ్లుగా కోర్టులో వివాదం నడుస్తోంది. ప్రభుత్వం చెల్లించే పరిహారంతో పిటిషనర్లు నష్టపోతున్నారంటూ వారి తరఫు న్యాయవాది వాదించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ న్యాయవాదిని కోరింది. మరోవైపు భూములు ఇచ్చిన డీ?పట్టాదారులకు అదనంగా ఎకారానికి రూ.5.50 లక్షలు చెల్లించాలని, ఈ మొత్తాన్ని రెండు వారాల్లోగా కోర్టులో డిపాజిటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద వీరిలో తొమ్మిది మందిని విచారించి నష్టపరిహారానికి అర్హులో కాదో గుర్తించి కోర్టుకు 45 రోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఐఐపీఈ పనులకు పిటిషన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ అవాంతరాలు సృష్టించరాదని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఐఐపీఈ విశాఖలో 2016లో ఏర్పాటైంది. ఇది ఐఐటీ, ఐఐఎంలతో సమాన స్థాయి కలిగి ఉంటోంది. పెట్రోలియం, కెమికల్ ఇంజినీరింగ్‌ల్లో అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులను ఆఫర్ చేస్తోంది. ఐఐపీఈ హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్, ఓఎన్‌జీసీ, గెయిల్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, బీపీసీఎల్‌తో పాటు ఐఐటీ ఖరగ్‌పూర్‌తో మెంటార్‌షిప్‌ను కలిగి ఉంది. పెట్రో యూనివర్సిటీ నిర్మాణం పూర్తయితే సుమారు 1200 మంది విద్యార్థులు బీటెక్‌లో పెట్రోలియం, కెమికల్ కోర్సులు అభ్యసించే వీలుంటుంది. అంతేకాదు.. వీటితో పాటు ఎమ్మెస్సీ, ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సులు చేయడానికి అవకాశం ఉంది. ప్రస్తుతం ఏయూ ప్రాంగణంలో పెట్రో వర్సిటీ కోర్సులు నిర్వహిస్తున్నారు. సబ్బవరం మండలం వంగలి సమీపంలో ఈ సంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం 201.8 ఎకరాల భూమిని కేటాయించింది. ఇందుకోసం మొత్తం రూ.1050 కోట్లకుగాను రాష్ట్ర ప్రభుత్వం చొరవతో కేంద్ర ప్రభుత్వం రూ.350 కోట్ల నిధులను మంజూరు చేసింది. కేటాయించిన స్థలంలో కొన్నాళ్లుగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇంతలో 26 ఎకరాలకు సంబంధించిన రైతులు పరిహారంపై కోర్టునాశ్రయించారు. ఈ నేపథ్యంలో ఐఐపీఈ నిర్మాణ పనులకు ఆటంకం కలిగించవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులివ్వడంతో ఇన్నాళ్లూ దీనికి ఉన్న అడ్డంకులు తొలగినట్టయింది. దీంతో ముందుగా అనుకున్నట్టు 2024?25 నాటికి ఈ వర్సిటీ నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించే అవకాశం ఉంది.

# అనకాపల్లిపైనే సత్యవతి దృష్టంతా..

విశాఖపట్టణం, ఆగస్టు 18, ఆమెను అంతా లక్కీ ఎంపీ అంటారు. అవును మరి ఎన్నికలు దగ్గర పడుతున్నదాకా ఆమె అనకాపల్లి ఎంపీ క్యాండిడేట్ అని ఆమెకే తెలియదు. కాంగ్రెస్ లో ఒక సాధారణ నాయకురాలిగా ఉన్న ఆమె ఇలా వైసీపీలో చేరగానే అలా ఎంపీ టికెట్ ఇచ్చేశారు జగన్. అంతే కాదు, వైసీపీ ఊపులో ఆమె మంచి మెజారిటీతో గెలిచి దేశంలోని అత్యున్నత చట్ట సభలో మెంబర్ అయిపోయారు భీశెట్టి సత్యవతి. ఇక రెండున్నరేళ్ళు కావస్తోంది. ఆమె ఎంపీగా ఏమైనా చేశారా అంటే లేదు అని సొంత పార్టీ వారే అంటారు. మరో వైపు ఆమెకు స్థానికంగా కూడా పార్టీ నుంచి సహకారం కూడా పెద్దగా లేదు.అయితే భీశెట్టి సత్యవతి తన రాజకీయ జీవితాన్ని లక్కీగా భావించడంలేదు. వీలైతే మరింతకాలం పొడిగించుకోవాలని చూస్తున్నారు. ఆమె విశాఖ ఎంపీ విజయసాయిరెడ్డితోనూ బాగానే ఉంటూ వస్తున్నారు. ఇపుడు ఏకంగా జగన్ తో కూడా గుడ్ రిలేషన్స్ మెయింటెయిన్ చేయాలని అనుకుంటున్నారు. ఈ మధ్య ఎంపీలతో జగన్ సమావేశం నిర్వహిస్తే అదే అదనుగా భీశెట్టి సత్యవతి జగన్ తో కొంతసేపు సమావేశమై తన నియోజకవర్గంలోని సమస్యలను ప్రస్తావించారు. అదే విధంగా స్థానికంగా ఉన్న రాజకీయ పరిస్థితులను కూడా ఆమె ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారని స్థానికంగా చర్చ నడుస్తోంది.జగన్ కూడా భీశెట్టి సత్యవతి చెప్పిన అన్ని విషయాలను సానుకూలంగా విన్నారని అంటున్నారు. తనకు పార్టీలో జరుగుతున్న అవమానాలు, ప్రత్యేకించి లోకల్ ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ రాజకీయాలు కూడా ఆమె అధినేత దృష్టికి తెచ్చారని అంటున్నారు. దాంతో పాటుగా తాను అనకాపల్లిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా జగన్ కి వివరించారని అంటున్నారు. మొత్తానికి తనకు ఎంపీగా ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంలేదని ఆమె ఫిర్యాదు చేసినట్లుగా మాత్రం తెలుస్తోంది. ఒక ఎంపీగా ఉంటూ ఎంతో చేయాలనుకున్న లోకల్ లీడర్స్ వల్లనే చేయలేకపోతున్నట్లుగా భీశెట్టి సత్యవతి వివరణ ఇచ్చారని తెలుస్తోంది.జగన్ కూడా పరిస్థితులు అన్నీ గమనిస్తున్నారని, తొందరలోనే ఎంపీ భీశెట్టి సత్యవతి లేవనెత్తిన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అని అనుచరులు అంటున్నారు.గుడి వాడ జోరు తగ్గించాలన్నదే ఎంపీ భీశెట్టి సత్యవతి వర్గీయుల డిమాండ్ గా ఉంది.

# టీడీపీలో కోవర్టులకు చెక్

గుంటూరు, ఆగస్టు 18, అదేంటి చంద్రబాబులో ఏం మార్పు వచ్చింది?ఆయన ఫ్యాన్ తమ్ముళ్ళకు చెక్ పెట్టడం ఏంటి అని డౌట్ రావొచ్చు..అసలు ఫ్యాన్ తమ్ముళ్ళు అనే కాన్సెప్ట్ ఏంటి అని అనుకోవచ్చు. ఫ్యాన్ అంటే వైసీపీ గుర్తు అనే సంగతి తెలిసిందే?అలాగే తెలుగు తమ్ముళ్ళు. ఇంకా ఫ్యాన్ తమ్ముళ్ళు అంటే. వైసీపీకి అనుకూలంగా రాజకీయం చేసే తమ్ముళ్ళు. అదేంటి టీడీపీ వాళ్ళు వైసీపీకి అనుకూలంగా ఎందుకు రాజకీయం చేసారని అనుకోవచ్చు.



అలా అనుకూలంగా రాజకీయాలు ఎందుకు చేయకూడదు అనేది కూడా ఉంది. అలా చేసేవారికి కోవర్టులు అంటారు. ఈ కోవర్టులు అన్నీ పార్టీల్లో ఉంటారు.అలాగే ప్రతిపక్ష టీడీపీలో కూడా ఈ కోవర్టులు ఉన్నారు.. పేరుకు టీడీపీలో ఉంటారు గాని, పనిచేసేది వైసీపీకి అనుకూలంగా. ఈ కోవర్టుల వల్ల టీడీపీకి చాలా నష్టం జరుగుతుంది..అలాంటి వారిని పక్కన పెట్టేయాలని బాబు భావిస్తున్నారు. ఇంకా వారిని పార్టీలో ప్రాధాన్యత ఇస్తే చిక్కులు తప్పవని బాబు గ్రహించారు. ఇప్పటికే వారి వల్ల పార్టీకి చాలా నష్టం జరిగింది. ఉదాహరణకు కుప్పం మున్సిపల్ ఎన్నికలో టీడీపీ ఓటమికి కోవర్టుల పాత్ర చాలా ఉంది.అసలు కుప్పం మున్సిపాలిటీ టీడీపీ కంచుకోట..అలాంటిది అక్కడ ఉన్న కొందరు టీడీపీ నేతలు?అధికార వైసీపీకి అనుకూలంగా పనిచేశారు?దీని వల్ల పార్టీకి బాగా నష్టం జరిగింది. అలాగే తిరుపతి అర్బన్ బ్యాంక్ ఎన్నికలో కూడా అదే జరిగింది. టీడీపీలో ఉంటూనే వైసీపీ గెలుపుకు సహకరిస్తున్నారు.అలాంటి వారిని ఇంకా ఉపేక్షించకూడదని బాబు ఫిక్స్ అయ్యారు..ఇప్పటివరకు ఎలాగోలా భరించారు?ఇక నుంచి వారికి ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వకూడదని, అసలు కొందరికి టికెట్లు కూడా ఇవ్వకూడదని ఫిక్స్ అయ్యారు. ఒకవేళ ఎవరైనా ఎదురు తిరిగి మాట్లాడి?పార్టీకి డ్యామేజ్ చేయాలని చూస్తే?వారిని మొహమాటం లేకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని బాబు చూస్తున్నారు. మొత్తానికైతే బాబులో బాగా మార్పు వచ్చింది..మరి కోవర్టులకు చెక్ పెట్టేస్తారో లేదో చూడాలి.

# వైసీపీలో నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు



ఒంగోలు, ఆగస్టు 18, ఏపీలో అధికార వైసీపీలో నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు ఏ మాత్రం తగ్గడం లేదు.. వైసీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి చాలా నియోజకవర్గాల్లో నేతల మధ్య రచ్చ నడుస్తూనే ఉంది.. ఒకటి, రెండు నియోజకవర్గాల్లో ఈ రచ్చ ఉంటే పర్లేదు.. కానీ రాష్ట్రంలో చాలా చోట్ల నేతల మధ్య రచ్చ నడుస్తోంది.. ఈ రచ్చ ఒకోసారి బయటపడుతుంది కూడా.. అంతర్గతంగా కుమ్ములాటలు ఉంటే ఎలాగోలా సర్దిచెప్పవచ్చు.. కానీ నేతలు బహిరంగంగానే రచ్చకు దిగుతున్నారు.చాలా నియోజకవర్గాల్లో ఆధిపత్యం కోసం, సీటు కోసం నేతల మధ్య వార్ నడుస్తోంది. ఇదే క్రమంలో వైసీపీకి కంచుకోటగా ఉన్న గుంటూరు ఈస్ట్ లో కూడా రచ్చ మొదలైంది. అసలు ఇక్కడ అంతర్గత పోరు అనేది పెద్దగా ఎప్పుడు జరగలేదు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక రచ్చ మొదలైంది. 2014, 2019 ఎన్నికల్లో ఈ సీటు వైసీపీనే గెలుచుకున్న విషయం తెలిసిందే.ముస్తఫా వైసీపీ తరుపున గెలుస్తూ వస్తున్నారు? వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇక్కడ రచ్చ లేదు?వైసీపీ అధికారంలోకి వచ్చాక రచ్చ మొదలైంది. పక్కన ఉన్న గుంటూరు వెస్ట్ లో ఎలాగో నేతల మధ్య పోరు నడుస్తోంది. టీడీపీ నుంచి గెలిచిన మద్దాలి గిరి వైసీపీ వైపుకు రావడంతో?అసలు గొడవ మొదలైంది. ఇక్కడ వైసీపీ తరుపున ఓడిపోయిన చంద్రగిరి యేసురత్నంకు..మద్దాలి అంటే పడటం లేదు. అలా అక్కడ గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయి. కంచుకోట లాంటి ఈస్ట్ లో కూడా అదే పరిస్తితి?ఎమ్మెల్యే ముస్తఫాకు, గుంటూరు నగర డిప్యూటీ మేయర్ సజీలకు పడటం లేదు. ముస్లిం వర్గానికి చెందిన ఈ ఇద్దరు నేతల మధ్య అంతర్గత పోరు నడుస్తుందట. ఈ మధ్య నియోజకవర్గంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముస్తఫా?ప్రతిదానికి పోటీ వస్తున్నవంటూ?సజీపై ఫైర్ అయ్యారట. తనని కాదని ఏమి చేయలేవంటూ ఎమ్మెల్యే వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం..ఇక దీనిపై సజీ వర్గం?వైసీపీ అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మొత్తానికైతే కంచుకోటలో కూడా నేతలు రచ్చ లేపుతున్నారు.

# సీఎం క్షమాపణ చెప్పాలి

విశాఖపట్నం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోయినందుకు ఈ రాష్ట్ర సీఎం క్షమాపణ చెప్పాలని బీజేపీ ఎంపి జీవిఎల్ నరసింహారావు డిమాండ్ చేశారు.విశాఖ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ డిపిఆర్ ఎందుకు పూర్తి చెయ్యలేదని ప్రశ్నించారు.అన్ని పథకాల లబ్ది దారులకు త్వరలో బిజెపి కార్యాలయం ఒక కాల్ సెంటర్ గా పని చేస్తుందని,విశాఖ లో 22 ఏ సెక్షన్ సమస్య కారణంగా 30 వేల మందికి రిజిస్ట్రేషన్ చేసుకునే అధికారం లేకుండా చేస్తున్నారని,15 రోజులో ఈ సెక్షన్ 22ను తొలగించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం టీచర్లు 9 గంటల లోపు యాప్ ద్వార నమోదు చేసు కోవాలని విధానం పెట్టారని,ఏ ప్రభుత్వంలోనైనా ఎక్కువ పని చేసేది టీచర్లే నని,మిగిలిన శాఖల అధికారులు నిర్ణీత కాలపరిధిలో వస్తున్నారా అని ప్రశ్నించారు.ప్రభుత్వం టీచర్లు పై కక్ష సాధింపు చర్య చేస్తోందా అనే అనుమానాలకు ప్రభుత్వ చర్యలు నిదర్శనంగా ఉందని చెప్పారు.

# జగన్ అడ్డాలో జనసేనాని





కడప, ఆగస్టు 18, ఏపీ సీఎం జగన్ అడ్డాలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాలు పెడుతున్నారు. పంటలు నష్టపోయి బలవన్మరణాలకు పాల్పడ్డ కౌలు రైతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించేందుకు జనసేనాని రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతు భరోసా యాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ ఈ నెల 20న ఉమ్మడి కడప జిల్లాలో పర్యటించనున్నారు. పంటసాగులో నష్టాల పాలై, అప్పుల బాధతో కుంగిపోయి ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పడమే కాకుండా.. ఒక్కొక్క బాధిత కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున పవన్ కళ్యాణ్ ఆర్థిక సాయం అంద జేస్తున్నారు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల పిల్లలకు చదువులను కూడా జనసేన పార్టీయే చూసుకుంటుందని భరోసా ఇస్తున్నారు. అందు కోసం జనసేనాని ఒక నిధిని కూడా ఏర్పాటు చేస్తున్నారు.వైసీపీ ప్రభుత్వం తీరుపైన, వైఎస్ జగన్ పరిపాలనా విధానాలపైన సమయం చిక్కిన ప్రతిసారీ విమర్శలు ఎక్కుపెడుతున్న పవన్ కళ్యాణ్.. జగన్ సొంత ఇలాఖాలో అడుగుపెడుతుండడంతో వైసీపీ శ్రేణుల్లో హీట్ పెంచేసింది. గతంలో చేసిన విమర్శలకు తోడు ఇప్పుడు తాజాగా మళ్లీ వైసీపీ పైన, జగన్ పైన ఇంకెలాంటి ఆరోపణలు సంధిస్తారో, ఏ విధంగా ఇరుకున పెడతారో అనే సంశయాలు వైసీపీ శ్రేణుల్లో పెరిగిపోతున్నాయంటున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సొంత జిల్లానే పవన్ కళ్యాణ్ టార్గెట్ చేస్తుండడంతో వైసీపీ నేతలు, శ్రేణులు ఏ విధంగా స్పందిస్తారో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అందుకు కారణం కూడా లేకపోలేదు. గతంలో అంటే.. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరఫున పులివెందుల పర్యటనకు వెళ్లిన ఆ పార్టీ అధినేత చిరంజీవి వాహనాలను వైఎస్సార్ అనుచరులు, బంధువులు ధ్వంసం చేశారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా అప్పటి మాదిరిగా అవాంఛనీయ సంఘటనలేవైనా జరుగుతాయా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ గతంలో మాదిరిగానే ఇప్పుడు వైసీపీ శ్రుణులు గానీ, వైఎస్సార్ బంధువులు గానీ జనసేన అధినేత వాహనాలపైన, వాహన శ్రేణిపైన దాడులకు దిగితే.. అనంతర పరిణామాలు ఏ విధంగా ఉంటాయో అనే భయాలు నెలకొంటున్నాయి.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలోనే 12 మంది కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారని జనసేన నేతలు చెబుతున్నారు. అంతే కాకుండా కడప జిల్లా వ్యాప్తంగా 80 మందికి పైగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటున్నారు. ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇస్తామని నోటిమాటగా చెప్పడమే కానీ.. సీఎం జగన్ ఒక్క కుటుంబానికి కూడా పరిహారం ఇవ్వలేదని వారు ఆరోపిస్తున్నారు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు వైఎస్సార్ బీమా కింద 7 లక్షల రూపాయల బీమా చెల్లించడం లేదని జనసేన నేతలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ సభలకు వెళ్లకుండా కౌలు రైతు కుటుంబాలను వైసీపీ నేతలు, అధికారులు వేధిస్తున్నారంటూ జనసేన నేతలు ఆరోపిస్తుండడం గమనార్హం.ఒక పక్కన తన సొంత జిల్లా, మరో పక్కన కౌలు రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లించకుండా, బీమా అందించకుండా తన సర్కార్ చేతులెత్తేసిన నేపథ్యంలో జనసేన అధినేత నేరుగా ఆయా బాధిత కుటుంబాలకే ఆర్థిక సాయం చేసేందుకు వస్తుండడాన్ని వైసీపీ నేతలకు అస్సలు సహించలేకపోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే గతంలో ప్రజారాజ్యం పార్టీ అధినేత, పవన్ కళ్యాన్ సొంత అన్న చిరంజీవి వాహనాలను ధ్వంసం చేసినట్లే ఇప్పుడు కూడా వైసీపీ శ్రేణులు విధ్వంసానికి పాల్పడే అవకాశం ఉందనే అనుమానాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. కడప జిల్లాలో కౌలురైతు భరోసా యాత్ర సందర్భంగా రాజంపేట నియోజకవర్గం సిద్దవటంలో జరిగే రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని కౌలు రైతు కుటుంబాల కష్టాలను పవన్ కళ్యాణ్ అడిగి తెలుసుకుంటారు.ఇప్పటికే సరైన ప్రణాళిక లేకుండా పరిపాలన సాగిస్తూ.. అన్ని వర్గాల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకున్న వైసీపీకి ఇప్పుడు జనసేనాని కడప టూర్ గోరుచుట్టు మీద రోకలిపోటులా మారనుందా? అనే భయాలు ఆ పార్టీ నేతల్లో పట్టుకున్నాయంటున్నారు. రైతు భరోసా అంటూ పవన్ కళ్యాణ్ తమ జిల్లాకు వచ్చి, వైసీపీ సర్కార్ పైన, జగన్ పైన ఎలాంటి బాంబులు పేలుస్తారో అనే ఆందోళన పట్టుకుందంటున్నారు. మొత్తానికి జగన్ ఇలాఖాలో పవన్ కళ్యాణ్ పర్యటన వైసీపీ నేతుల, శ్రేణుల్లో తీవ్రమైన హీట్ కు కారణం అవుతుందా అనే అనుమానాలు రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.

# లంకభూముల్లో పంటలకు నష్టం

## ఆందోళనలో రైతాంగం

విజయవాడ,ఆగస్టు18(: లంకల్లో నీట మునిగిన పంటలు కృష్ణానది మధ్యలో లంక గ్రామాల రైతులు సాగు చేసిన పంటలు వరదతో ముంపునకు గురవుతున్నాయి. గోదావరి, కృష్ణాలు పొంగడంతో పంటలు నీట మునిగాయి. పసుపు, కంద, పండ్ల తోటలు, అరటి పంటలు ముంపునకు గురయ్యాయి. వీటిల్లో మొక్కజొన్న, పత్తి, పసుపు, అరటి, కంద కూడా ఉన్నాయి. లంక భూములు అత్యంత సారవంతమైనవి కావడంతో ఇక్కడ ఉద్యాన, వాణిజ్య పంటలు విస్తారంగా సాగు చేస్తారు. దిగుబడులు కూడా ఎక్కువగా ఉండటం, భూగర్భ జలాల లభ్యత ఉండటంతో కౌలు ధరలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఉద్యాన, వాణిజ్య పంటలు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఎగువన ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో నష్టతీవ్రత తగ్గుతుందని జలవనరుల శాఖ అంచనా వేస్తోంది. కృష్ణానదికి వరద ప్రవాహం కొనసాగు తుండడంతో లంక గ్రామాల్లో పంటలు నీట మునుగుతున్నాయి. ప్రకాశం బ్యారేజీ నుంచి నీటిని విడుదల చేస్తుండటంతో లంక ల్లోని పంట పొలాలకు వరద చేరుతోంది. ప్రస్తుతం ఉన్న ప్రవాహంతో పెద్దగా ఇబ్బంది లేకపోయినా మరికొంత పెరిగితే పంటలకు తీవ్ర నష్టం వాటిల్లనుంది. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద తగ్గడంతో నాగార్జునసాగర్, శ్రీశైలంలలో నీటి నిల్వను క్రమంగా పెంచుతున్నారు. దీనిలో నిల్వను పెంచుతూ దిగువకు విడుదల చేసే పరిమాణాన్ని తగ్గించారు. ఇదే పరిస్థితి కొనసాగితే బ్యారేజీ దిగువన ఉన్న లంక గ్రామాలకు ఇబ్బంది ఉండదని జలవనరుల శాఖ అంచనా వేస్తోంది. వరద ముంపు ఉన్న లంక గ్రామాల ప్రజలను ముందస్తుగా ఖాళీ చేయించారు. కృష్ణానది, కరకట్టకు మధ్య ఉన్న లంక గ్రామాల్లోని పొలాల్లో ఇసుక, మట్టి కోసం పెద్దఎత్తున గోతులు పెట్టడంతో నది ప్రవాహం పంట పొలాల్లోకి వస్తోంది. తీరం వెంబడి ఉన్న గట్ల పక్కనే పెద్దపెద్ద గోతులు పెట్టి మట్టిని తరలించడంతో వాటిల్లోకి వరద చేరుతోంది. పోతార్లంక సమీపంలో ఇలా గట్టు తెగి పొలాల వైపు వస్తుందని రైతులు ఆందోళన చెందారు. నదిలో పెద్దఎత్తున ఇసుక, మట్టి తవ్వకాలు చేయడంవల్ల ప్రవాహాలు మరింత ప్రమాదకరంగా మారుతు న్నాయి. రైతుల పొలాల చెంత పెట్టిన గోతులవల్ల పొలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇటుక బట్టీల కోసం తవ్విన గోతులు రైతులకు శాపంగా మారుతున్నాయి.

# విప్రో ఉద్యోగులకు శుభవార్త!



సెప్టెంబర్ 1నుంచి ఉద్యోగుల జీతాల పెంపు, హైక్స్‌పై ప్రముఖ టెక్ దిగ్గజం విప్రో స్పందించింది. ఉద్యోగుల జీత భత్యాల విషయంలో ఎలాంటి మార్పులు ఉండబోవని స్పష్టం చేసింది. ఇప్పటికే తాము తీసుకున్న నిర్ణయంపైనే కట్టుబడి ఉన్నామని తెలిపింది. దేశంలో ఐటీ రంగం రోజురోజుకి వృద్ధి చెందుతుంది. దీంతో అవకాశాలు పెరిగిపోయాయి. అందుకే అట్రిషన్ రేటును నియంత్రించడం, కొత్త టాలెంట్‌ను గుర్తించి వారికి అవకాశాలు కల్పించేలా విప్రో తన ఉద్యోగులకు బోనస్‌లు, ఇంక్రిమెంట్‌లు భారీగా పెంచే అవకాశం ఉందంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. అదే సమయంలో ద్రవ్యోల్బణం ప్రభావం ఉద్యోగుల జీతాలపై ప్రభావం చూపే అవకాశం ఉందంటూ మరికొన్ని నివేదికలు హైలెట్ చేశారు. ఈ నేపథ్యంలో జీతాల పెంపులో ఎలాంటి మార్పులు లేవని, సెప్టెంబర్ నుంచి శాలరీ హైక్ అమల్లోకి వస్తాయని విప్రో ప్రకటించింది. జూలై నుండి విప్రో ఉద్యోగులకు ప్రమోషన్‌లు ఇవ్వడం ప్రారంభించింది. ఇందులో భాగంగా కంపెనీ తన టాప్ పెర్ఫార్మర్లకు, మిడ్ నేజ్‌మెంట్ స్థాయి వరకు ప్రమోషన్లను అందించాలని నిర్ణయించుకుంది. సెప్టెంబర్‌లో ఆ సంఖ్యను మరింత పెంచే అవకాశం ఉంది' అని విప్రో తెలిపింది.

# మరోసారి ఉదారతను చాటుకున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



శ్రీకాళహస్తి: విద్యార్థిని చదువు మధ్యలో ఆగిపోకుండా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి రూ.50 వేలు సాయం చేసి మరోసారి ఉదారతను చాటుకున్నారు. తొట్టంబేడు మండలం రాంబట్లపల్లెకు చెందిన సుధాకర్‌నాయుడు, విజయ దంపతుల కుమార్తె జ్యోత్స్న మదనపల్లెలో ఓ ప్రైవేటు కళాశాలలో బీఫార్మసీ చివరి సంవత్సరం చదువుతోంది. వారిది పేద కుటుంబం కావడంతో చదువుకు ఇబ్బంది కలిగింది.వారు బుధవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని కలిసి తమ గోడును వినిపించారు. స్పందించిన ఆయన రూ.50 వేలు ఆర్థిక సాయం చేశారు. అంతేకాకుండా విద్యార్థినికి ల్యాప్‌ట్యాప్‌ను ఈ నెల 20వ తేదీన తీసిస్తానని హామీ ఇచ్చారు. మధ్యలో చదువు ఆగిపోకుండా సాయం అందిస్తానని వెల్లడించారు. దీంతో సుధాకర్‌నాయుడు దంపతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# బహుజన ఉద్యమాలను బలోపేతం చేయండి

## నూతన జిల్లా ప్రధాన కార్యదర్శిగా పొన్నం ప్రసాద్ గౌడ్

కమాన్ పూర్ పెద్దపెల్లి జిల్లాలో బహుజన ఉద్యమాలను బలోపేతం దిశలో బహుజన ప్రతినిధులు సంఘటిత ఉద్యమాలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ బీసీ భవన్ లో జరిగిన పెద్దపెల్లి జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు సమావేశ అధ్యక్షుడుగా జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడూరి శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా పున్నం ప్రసాద్ గౌడ్, జిల్లా మహిళ అధ్యక్షురాలుగా పెంచికల రమ్య యాదవ్ లు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ముఖ్యంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన బీసీ గురుకులాలను మరియు ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థుల స్కాలర్షిప్ పెంపొందించేలా ప్రభుత్వం పై ఒత్తిడి వచ్చేలా ఉద్యమాలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్ లతోపాటు బొద్దుల అరుణ ,వింజమూరు సురేష్, సబ్బు సతీష్, రెడ్డి శేఖర్, నల్లవెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# స్కూల్ వ్యాన్ బోల్తా..విద్యార్థులకు గాయాలు

నెల్లూరునెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెం మండలం మినగల్లు గ్రామం వద్ద స్కూల్ బస్ బోల్తా పడింది. ఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలు అయ్యాయి. సాల్మాన్ పురంతోపాటు మినగల్లు గ్రామం నుండి విద్యార్థులను ఎక్కించుకొని బుచ్చిరెడ్డి పాలెం లోని స్కూల్ కి వెళుతుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో బస్సు ఒక్కసారిగా అదుపుతప్పి పక్కనే వున్న పంట పొలాల్లోకి పల్టీ కొట్టింది. బస్సులో 20 మంది విద్యార్థులు ఉండగా వారిలో ముగ్గురు విద్యార్థులకు గాలైయ్యాయి. గాయాలైన వారిని చికిత్స నిమిత్తం బుచ్చిరెడ్డిపాలెంకు తరలించారు. డ్రైవర్ అక్కడి నుండి పరారయ్యాడు. పోలీసులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు

# పప్పును ప్రజలు నమ్మడంలేదు

తిరుమల తింగరోడైన పప్పు గాడు కూడా ఏపి సీఎం జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తున్నారని ఏపి పర్యాటక శాఖా మంత్రి ఆర్.కే.రోజా అన్నారు.. ఇవాళ ఉదయం నగిరి నియోజకవర్గం ప్రజలతో పాటుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.. అనంతరం ఆలయ వెలుపలక ఆర్.కే.రోజా మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్ సుపరిపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేసి పారదర్శక పాలనా సాగిస్తున్నారని జగన్మోహన్ రెడ్డిని ఆర్.కే.రోజా కొనియాడారు.. సర్వేలు ఏదైనా, గెలుపు మాత్రం సీఎం జగన్ దే అంటూ ఘటాపధంగా చెప్పారు.. తింగరోడైన పప్పు గాడు కూడా సీఎం జగన్ పై విమర్శలు చేయడమే అన్న ఆమె, సీఎం ఏ పరిశ్రమను ప్రారంభించిన అవి మేము తెచ్చిన పరిశ్రమలు అని చెప్తాడని, సీఎం జగన్ చూసి కంపెనీలు పారిపోతున్నాయని కాంట్రవర్సీ గా పప్పు మాట్లాడడం సరైనా పద్దతి కాదన్నారు.. ప్రజలు పప్పును నమ్మే పరిస్థితి లేదని, ఈస్ అఫ్ డూయింగ్ లో సీఎం జగన్ నంబర్ 1 గా వచ్చారని, ఏటీసీ కంపెనీ సీఎం జగన్ ను కొనియాడుతున్నట్లు చెప్పారు.. రాష్ట్ర ప్రభుత్వం సహకారం చాలా బాగుందని, మా లాంటి వాళ్లకు ఏపీ సరైన వేదిక అంటూ స్టేట్మెంట్స్ ఇస్తున్నారని ఆమె చెప్పారు.. ఆదానీ, అంబానీ, అపాచీ వంటి మరెన్నో కంపెనీలు ఏపీలో పరిశ్రమలు పెడుతున్నాయని గుర్తు చేశారు.. ఇవ్వని పప్పుకు కనపడటం లేదంటే, పప్పు ''ఐ ఆసుపత్రి''లో చూపించుకోవాలన్నారు..చంద్రబాబు బుర్రలో ఒక్క సంక్షేమ పథకం రాలేదని, పేదల పక్షాన ఆలోచించే మహా నేతలు వైఎస్ఆర్, సీఎం జగన్ అని ఆమె చెప్పారు..వచ్చే ఎన్నికల్లో టీడీపీ అపోజిషన్ పార్టీగా కూడా అర్హత కోల్పోనుందని, కుప్పం లోనూ, మంగళగిరి లోనూ టీడీపీని పట్టించుకొనే వారే లేరని మంత్రి రోజా అన్నారు..

# పేలుడుతో టిఫిన్ సెంటర్ ధ్వంసం

విశాఖపట్నం విశాఖపట్నంలోని ఆటోనగర్లోని ఓ టిఫిన్ సెంటర్ వద్ద గురువారం ఉదయం పేలుడు చోటుచేసుకుంది. ఈ పేలుడుతో టిఫిన్ సెంటర్లోని సామగ్రి మొత్తం ధ్వంసమైంది. పేలుడుతో స్థానికులు ఒక్కసారిగా పరుగులు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు, జాగిలాలు, బాంబు స్క్వాడ్తో ఘటనాస్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. తొలుత గ్యాస్ సిలిండర్ పేలుడుగా భావించినా.. తీవ్రత ఎక్కువగా ఉండటంతో వేరే కారణంవుందని పోలీసులు అనుమానిస్తున్నారు.

# ఆ పోలీసులపై చర్య తీసుకోవాలి

నెల్లూరు అసలైన నిందితుడిని తప్పించి మరొకరిని హత్య కేసులో ఇరికించేందుకు ప్రయత్నించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ఆదేశించారు.నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం గుడ్లూరువారిపాళెం గ్రామానికి చెందిన మైలారి పెంచలయ్య ఇటీవల హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో వెంకటాచలం పోలీసులు విచారణ పేరుతో అసలైన నిందితుడిని తప్పించి మరొకరిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారనీ, తమకు న్యాయం చేయాలని కోరుతూ పెంచలయ్య బంధువులు ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించారు. దీంతో ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ బుధవారం రాత్రి గుడ్లూరువారిపాలేనికి వచ్చి పెంచలయ్య భార్య శ్రావణి, కుటుబ సభ్యులతో మాట్లాడారు. జరిగిన ఘటనపై ఆరా తీశారు. ఫిర్యాదు అనంతరం జరిగిన పోలీసుల విచారణ జరిపిన తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అసలైన నిందితుడిని పక్కన పెట్టి హతుడి భార్యకు తమ్ముడు వరుస అయిన వ్యక్తిని తీసుకెళ్లి స్టేషన్‌లో నిర్బంధించి హత్య చేసినట్లు ఒప్పుకోవాలని ఒత్తిడి చేశారన్నారు. ఈ కేసును తక్షణమే హత్య కేసుగా నమోదు చేయాలని డీఎస్పీకి సూచించగా, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తరవాత చేస్తామని డీఎస్పీ హరనాథ్‌రెడ్డి వివరించారు. ముందుగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్య కేసు కట్టి పోస్టుమార్టం నివేదిక వచ్చిన తరవాత మిగిలినవి నమోదు చేయాలన్నారు. హతుడి భార్యకు ప్రభుత్వం తొలివిడత రావాల్సిన నగదు రూ.4,12,500 నగదుతోపాటు, ఆర్నెల్లకు సరిపడా నిత్యావసరాలు అందజేయాలని ఆదేశించారు. హంతకుడిని తప్పించేందుకు ప్రయత్నించిన సీఐతో పాటు మహిళా కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని డీఎస్పీని ఆదేశించారు. ఆయన వెంట పలువురు అధికారులున్నారు.

## 26 వ తేదీన జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




నంద్యాల :- భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర మహాసభలు విశాఖపట్నంలో26.27.28 తేదీలలో జరుగుతున్నాయన్నారు. గురువారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహాసభలో రాష్ట్ర ప్రభుత్వము ప్రజావ్యతిరేక చర్యలు చేపడుతూ ప్రజలనుంచి దోచుకుంటున్నారని వీటికి వ్యతిరేకంగా జరుగుతున్న మహాసభలలో చర్చించి రాజకీయ ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకుని ముందుకు పోయేందుకు దోహదపడుతుందని రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె రామాంజనేయులు పిలుపునిచ్చారు. సిపిఐ నంద్యాల జిల్లా కార్యవర్గము ప్రథమ సమావేశము కె భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు. ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. పి.సుంకయ్య. కే. రాధాకృష్ణ. కే ప్రసాద్. మోట. రాముడు. నాగ రాముడు. ధనుంజయుడు.పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు. మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము 8 ఏళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. దేశంలోని ప్రజలు పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుంటే మరో పక్క ప్రజలను మభ్యపెట్టేందుకు స్వచ్ఛభారత్ అంటూ ప్రజలను ప్రధాని నరేంద్ర మోడీ మభ్యపెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి మూడేళ్ళ పాలనలో అప్పులు తప్ప అభివృద్ధి శూన్యం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన హక్కు లను ప్రధాని నరేంద్ర మోడీతో అడిగి తెచ్చేందుకు భయపడుతూ పూర్తిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాల ద్వారా దేశ ప్రజలను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కలిసి ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అందుకే ఈ మహాసభలలో ఐక్య కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.

## మొబైల్లో ముఖ హాజరు ను ప్రభుత్వం విరమించుకోవాలి....



డోన్, :ప్రభుత్వ ఉపాధ్యాయుల కు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ ద్వారా ముఖ హాజరు ని డోన్ మండలం లో గల అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు బహిష్కరిస్తున్నట్టు ఫ్యాఫ్టో ఉపాధ్యాయ సంఘ చైర్మన్ వెంకట రమణ, కో చైర్మన్ వెంకట సుబ్బారెడ్డి, ఎన్.ఎస్. బాబు, లక్ష్మయ్య, శివ ప్రసాద్, లక్ష్మి కాంతరెడ్డి, సురేష్, భాను ప్రకాష్ రెడ్డి, శ్రీనివాసులు, ప్రసాద్ రెడ్డి,సుభాన్,షేక్ హుస్సేన్, భాస్కర్, గ్రేసమ్మ, రంగనాథ్, వెంకటేష్, శివుడు, రమేష్, గోవిందరెడ్డి, తదితరులు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఫ్యాఫ్టో నాయకులు మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్ గారికి, ఉప విద్యాశాఖాధికారి కార్యాలయం లో జయరాం నాయక్ గారికి వినతి పత్రం అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతపేట డోన్ నందు ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ గారికి ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు.అలాగే జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, డోన్ ఉపాధ్యాయులు కూడా ప్రధానోపాధ్యాయులు మైమున్నిసాకు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వమే నాణ్యమైన పరికరాలు సమకూర్చి దానికి సంబంధించిన సర్వర్ సామర్థ్యం ని పెంచి బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని అలా కాకుండా ఇప్పటికే అనేకమైన జీజూజా లతో విద్యాబోధన కుంటుపడుతున్న సమయంలో ఇంకొక అప్ ద్వారా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేసి బోధన కి దూరం చేయడం సరికాదన్నారు.కావున ప్రభుత్వం తక్షణమే ఈ ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## బాలాకాడమీ రవింద్ర హై స్కూల్ యందు ఘనంగా నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

నంద్యాల :-నంద్యాల పట్టణంలోని బాలాకాడమీ రవీంద్ర హై స్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని గురువారం నాడు విద్యార్థుల చేత శ్రీకృష్ణ వేషధారణ వేయించి ద్వారకను తలపించేలా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీ లత , వైస్ ప్రిన్సిపల్ హరిచందన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మరియు మాధవీ లత మాట్లాడుతూ...శ్రీ ముఖనామ సంవత్సర దక్షిణాయన శ్రావణ బహుళాష్టమి రోహిణి నక్షత్రం నాలుగో పాదం బుధవారం నాడు అర్ధరాత్రి యదవంశంలో దేవకి వసుదేవుల పుత్రునిగా శ్రీకృష్ణుడు జన్మించాడు. బాలకృష్ణుడు దిన దిన ప్రవర్ధ మానమగుచు తన లీలా వినోదులచే బాల్యం నుండి అడుగడుగునా భక్తులకు జ్ఞానోపదేశం చేస్తూ వచ్చినాడు. ఈ బాలకృష్ణుడు ఇంటింటా తన స్నేహితులతో వెన్న ముద్దలు దొంగలిస్తూ విన్నదొంగగా ముద్ర వేసుకున్నాడు.అలా వెన్నముద్దల దొంగతనంలో కూడా మానవులకు అందని దేవరాహాస్యం ఉంది. వెన్న జ్ఞానానికి సంకేతంగా





చెబుతారు. పెరుగును మదించగా మదించగా కానీ వెన్న లభ్యం కాదు కదా! అట్టి తెల్లని వెన్నను తాను తింటూ ఆ అజ్ఞానం అనే నల్లటి కుండను బద్దలు కొట్టి మానవులలో జ్ఞానజ్యోతిని వెలిగించడవే కృష్ణ సందేశంగా భావించాలి అని చెప్పారు. అలాగే చిన్నారి చేష్టలలో మరో సందేశాన్ని చెప్తారు. గోపికలు కుండలలో ఇండ్లకు నీళ్లను యమునా నదిలో నుండి తీసుకుని వెళుతూ ఉంటే రాలని విసి చిల్లుపెట్టేవాడట. అలా ఆ కుండ మానవ శరీరము అనుకుంటే ఆ కుండలోని నీరు అహంకారం. ఆ అహంకారం కారిపోతేనే గాని జీవికి ముక్తి లభించదని ఇలా వారి లీలలలోని ఆంతర్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఒక చిన్నతనం నుండి అనేక మంది రాక్షసులను సంహరిస్తూ దుష్ట శిష్ట రక్షణ కావిస్తూ కురుపాండవ సంగ్రామంలో అర్జునునకు రథసారధి అయ్యి అర్జునునిలో ఏర్పడిన అజ్ఞానాంధకారాన్ని తొలగించుటకు విశ్వరూపాన్ని చూపించి గీతను బోధించి తద్వారా మానవాళికి జ్ఞానామృతాన్ని ప్రసాదించాడు. కృష్ణ తత్వాన్ని కొనయాడి చెప్పుటకు వెయ్యి తలలు కలిగిన ఆదిశేషులకే సాధ్యం కాదని విద్యార్థులకు వివరించారు. ఇంతటి గొప్ప కృష్ణ భగవానుని జ్ఞానబోధతో మానవుడు తనలో ఉన్నటువంటి జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని అజ్ఞానాంధకారాన్ని పోగొట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## డోన్ యన్ యన్ కాలనీ జడ్పీహైస్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డోన్ డిప్యూటీ డి ఈ ఓ అనురాధ



డోన్, :డోన్ యన్ యన్ కాలనీ జడ్పీహైస్కూల్ ను డిప్యూటీ డి ఈ ఓ అనురాధ ఆకస్మికంగా తనిఖీ చేశారు, స్థానిక పట్టణంలో గురువారం ఉదయం యన్ యన్ కాలనీ లో ఉన్న జడ్పీ హైస్కూల్ తనిఖీ అనంతరం డిప్యూటీ అనురాధ విలేకరులతో మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు జగదీష్ నాయక్ పాఠశాల కు సరిగ్గా రావడం లేదని గత వారం విద్యార్థుల తండ్రి స్పందన కార్యక్రమం లో యం ఈ ఓ ప్రభాకర్ కు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, ఆ కంప్లైంట్ పై విచారణ జరిపెందుకు రావడం జరిగింది, ఈ పాఠశాలలో ఉపాధ్యాయులను విచారించాగా గత రెండు నెలలు నుంచి బడి కి రావడం లేదని పాఠశాలలో మిగతా ఉపాధ్యాయులు తెలిపారు, అలాగే విద్యార్థులు ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు రావడం లేదని చెప్పడం జరిగింది,ఇతని పై ఇదివరకు ప్యాపిలీ మనండలం చిన్నపొందిల్లా జడ్పీ పాఠశాల్లో ఇలాగే కంప్లైంట్ ఉండేది, ఇప్పుడు ఇక్కడ మళ్ళీ ఈ విధంగా చేయడం మొదలుపెట్టాడు, అందుకని జగదీష్ నాయక్ యొక్క జీతం ఆపే విధంగా చర్యలు తీసుకోవాలి యం ఈ ఓ ప్రభాకర్ కు ఆదేశాలు చేయడం జరిగింది ఆమె తెలిపారు,రికార్డ్స్, ఉపాధ్యాయ హాజరు పట్టిక, పాఠశాలలో తరగతి గదులు, పాఠశాల విద్యార్థుల మధ్యాహ్నం భోజనం పథకం,పాఠశాల నాడు – నేడు పనులు గురించి ప్రధాన ఉపాధ్యాయులు రామ్ ప్రసాద్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు,అనంతరం పట్టణంలో కొత్తపేట జడ్పీ హై స్కూల్ కూడా తనిఖీ చేయడం జరిగింది, అక్కడ పాఠశాలలో హాజరు పట్టిక లను,మధ్యాహ్నం భోజనం ను పరిశీలించి ప్రధాన ఉపాధ్యాయులు గంగిరెడ్డి ని అడిగి వివరాలు తెలుసు కొన్నారు,పాఠశాల్లో ఉపాధ్యాయులు అందరూ పాఠశాలకు టైమ్ కు రావాలి అన్నారు

## ప్రభాస్ తో సినిమా తేడా కొడితే డైరెక్టర్స్ పరిస్థితి అంతేనా?



పవన్ కల్యాణ్ రీసెంట్ గా మలయాళ హిట్ ఫిల్మ్ 'అయ్యప్పనుమ్ కోషియుమ్' మూవీని తెలుగులో రీమేక్ చేసిన విషయం తెలిసిందే. 'భీమ్లానాయక్' పేరుతో తెలుగులో రీమేక్ అయిన ఈ మూవీకి అయ్యారే అప్పట్లో ఒకడుండేవాడు' చిత్రాల ఫేమ్ సాగర్ కె.చంద్ర దర్శకత్వం వహించారు.బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్నే సొంతం చేసుకున్న ఈ మూవీకి త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే డైలాగ్స్ తో పాటు అన్నీ తానే చూసుకున్నాడు. దీంతో ఈ మూవీ హిట్ అనిపించుకున్నా సాగర్ చంద్రకు మరో ప్రాజెక్ట్ రాకపోవడం గమనార్హం. ఇక ప్రభాస్ తో సినిమాలు చేసిన ఇద్దరు దర్శకులదీ ఇదే పరిస్థితి. ప్రభాస్ నటించిన 'రాధేశ్యామ్' మూవీకి రాధాకృష్ణకుమార్ దర్శకత్వం వహించారు.రూ. 350 కోట్ల భారీ బడ్జెట్ తో రొమాంటిక్ లవ్ స్టోరీగా రూపొందిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్ గా నిలిచింది. ఈ బడ్జెట్ లో చాలా వరకు రికవరీ కాలేదు. దీంతో ఈ దర్శకుడితో పని చేయడానికి ఒక్క హీరో కూడా ముందుకు రావడం లేదట. కనీసం టైర్ 2 హీరోలు కూడా పెద్దగా ఆసక్తి చూపించకపోవడం అతని పరిస్థితికి అద్దంపడుతోందని ఇన్ సైడ్ టాక్. ఇక ఇదే దర్శకుడి తరహాలో ప్రభాస్ తో కలిసి వర్క్ చేసిన దర్శకుడు సుజీత్.ప్రభాస్ – సుజీత్ ల కలయికలో 'సాహో' మూవీ రూపొందిన విషయం తెలిసిందే. భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ మూవీ దక్షిణాదిలో పెద్దగా ప్రభావాన్ని చూపించలేకపోయింది. ఉత్తరాదిలో మాత్రం ఫరవాలేదనిపించింది. దీంతో సుజీత్ తో సినిమా చేయడానికి పెద్దగా హీరోలు ఆసక్తి చూపించడం లేదట. గతంలో 'గాడ్ ఫాదర్' విజయ్ 'పోలీసోడు' (తెలుగు రీమేక్) సినిమాలకు సుజీత్ పేరు వినిపించింది. కానీ చివరి నిమిషంలో 'గాడ్ ఫాదర్' కు దర్శకుడు మారగా 'పోలీసోడు' రీమేక్ ఇప్పటికీ చర్చల దశలోనే వుండిపోయింది.దీంతో చాలా మంది భారీ బడ్జెట్ సినిమాలు చేసినా వాటిని సక్రమంగా తెరపై ఆవిష్కరించకలేకపోతే ఎలాంటి ఫలితాలని అందిస్తాయో వీరే బెస్ట్ ఎగ్జాంపుల్ అని ప్రస్తుతం తనతో సినిమాలు చేస్తున్న వారు వీరిని చూసి జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాలని ఇండస్ట్రీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయట.

స్టార్ హీరోలతో సినిమాలు చేయాలని త్వరగా స్టార్ డైరెక్టర్ల జాబితాలో చేరిపోవాలని చాలా మంది దర్శకులు ప్రయత్నించి అవకాశాల్ని సొంతం చేసుకుంటున్నారు. కానీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడంతో అవే సినిమాలు వారి కెరీర్ కు శాపాలుగా మారుతున్నాయి. స్టార్ హీరోలతో సినిమా చేశాక వారి కెరీర్ ప్రశ్నార్థకంలో పడిపోతోంది. ఈ మధ్య ఈ తరహా దర్శకుల సంఖ్య క్రమ క్రమంగా పెరిగిపోతుండటం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తో సినిమా చేసిన సాగర్ చంద్రతో పాటు ప్రభాస్ తో అత్యంత భారీ సినిమాలు చేసిన రాధాకృష్ణ కుమార్ సుజీత్ ల పరిస్థితి ఇప్పుడు అలాగే వుంది. పవర్ స్టార్

## స్టార్ హీరోయిన్ అంతటి బాధను భరించిందా?

సినిమా అంటే కొంత మందికి ప్యాషన్.. కొం మందికి ప్రాణం. సినిమా కోసం ఏది చేయడానికైనా సిద్ధపడుతుంటారు. భరించలేని బాధని కూడా ఆనందంగా భరిస్తూ సినిమా రంగంలో తమని ఆరాధించే వారి కోసం శ్రమిస్తుంటారు. క్రేజీ హీరోయిన్ సాయి పల్లవి కూడా ఇదే తరహాలో బాధని ఆనందంగా భరిస్తూ అభిమానుల కోసం శ్రమించిందట. వివరాల్లోకి వెళితే.. మలయాళ మూవీ 'ప్రేమమ్'తో మలర్ గా పాపులర్ అయిన సాయి పల్లవి ఆ సినిమాతో తెలుగులో అవకాశాన్ని సొంతం చేసుకుంది.సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల తెరకెక్కించిన ఎమోషనల్ లవ్ స్టోరీ 'ఫిదా'తో తెలుగు ప్రేక్షకుల్ని ఒక్కసారిగా ఫిదా చేసేసింది. తనదైన నటన మెస్మరైజ్ చేసే డ్యాన్స్ తో తెలుగు ప్రేక్షకుల హదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. క్రేజీ



కథనాయికగా హీరోల తరహాలో క్రేజ్ ని స్టార్ డమ్ ని సొంతం చేసుకుంది. సాయి పల్లవి సినిమాలో వుందంటే ప్రేక్షకులు థియేటర్లలకు వచ్చేలా ప్రేక్షకుల్లో తిరుగులేని క్రేజ్ ని దక్కించుకున్న హీరోయిన్ గా పేరు తెచ్చుకుంది.ఈ మధ్య కాలంలో ఈ తరహాలో పేరు తెచ్చుకున్న హీరోయిన్ సాయి పల్లవి కావడంతో ఆమె సినిమాలంటే ప్రేక్షకులు అమితాసక్తిని చూపించడం మొదలు పెట్టారు. తెలుగు తమిళ మలయాళ భాషల్లో భారీ ఫ్యాన్ బేస్ ని సొంతం చేసుకుని రికార్డు సాధించిన సాయి పల్లవి లేడీ పవర్ స్టార్ అనిపించుకుంది. తన ఫ్యాన్స్ ని ఏ విషయంలోనూ నిరుత్సాహ పరచకూడదని సాయి పల్లవి 'ఫిదా' మూవీ నుంచి 'శ్యామ్ సింగరాయ్' సినిమాల వరకు మెస్మరైజింగ్ డ్యాన్స్ తో అదరగొట్టిన విషయం తెలిసిందే.అయితే 'శ్యామ్ సింగరాయ్'లోని క్లాసికల్ డ్యాన్స్ నంబర్ టైమ్ నుంచి ప్రతీ పాటకు డ్యాన్స్ చేయడానికి చాలా ఇబ్బందిపడిందట. ఆ బాధని పంటి బిగువున భరిస్తూ ఫ్యాన్స్ ని సంతోష పెట్టడానికి ప్రయత్నించిందట. ఈ విషయాన్ని ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించిందని నెట్టింట ఓ వర్త వైరల్ అవుతోంది. ఇటీవల ఓ మీడియాకు ప్రత్యేకంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సాయి పల్లవి షాకింగ్ విషయాల్ని వెల్లడించినట్టుగా చెబుతున్నారు.పీరియడ్స్ టైమ్ లో డ్యాన్స్ చేయడం తనకు కష్టంగా అనిపించిందని అది తనని శారీరకంగా మానసికంగా దెబ్బతీసిందని 'శ్యామ్ సింగరాయ్'లోని క్లాసికల్ సాంగ్ నుంచి తను చేసిన ప్రతీ పాటని పీరియడ్స్ టైమ్ లోనే చేశానని సాయి పల్లవి చెప్పిందట. అయితే ఈ వార్త ఫ్యాన్స్ ని షాక్ కు గురిచేస్తోంది. చేసే వృత్తి పట్ల తనని అభిమానించే అభిమానుల పట్ల సాయి పల్లవికి వున్న డెడికేషన్ ని ఈ సంఘటన తెలియజేస్తోందని పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.


## టాలీవుడ్..కోలీవుడ్ లో 'టైగర్-3'..భాయ్ సైతం సీన్ లోకి!

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ సైతం సౌత్ లో ఎంట్రీ ఇస్తున్నాడా? టాలీవుడ్..కోలీవుడ్ మార్కెట్ పైనా భాయ్ కన్నేసాడా? అంటే అవుననే తెలుస్తోంది. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా 'టైగర్ -3' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. షూటింగ్ దశలో ఉన్న చిత్రాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ 21న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. టైగర్ మొదటి భాగం రిలీజ్ అయి ఆగస్టు 15 నాటికి సరిగ్గా పదేళ్లు పూర్తయింది. మొదటి రెండు భాగాలైన 'ఏక్ థా



టైగర్'..టైగర్ జిందాహైలకు సంబంధించి గ్లింప్స్ ని ఇన్ స్టాలో పంచుకున్నారు.నిర్మాణ సంస్థ యశ్ రాజ్ ఫిలింస్ యూ ట్యూబ్ లో ప్రత్యేక గ్లింప్స్ వీడియోని సైతం రిలీజ్ చేసింది. పదేళ్ల కిందట సింహ గర్జన చేస్తూ మీ హృదయాల్లో ఒక స్థానం సంపాదించుకున్నాడు. అదే ఊపుతో సల్మాన్ మళ్లీ వస్తున్నాడు.టైగర్ గర్జన అభిమానుల అంచనాలు మించి ఉంటుంది. వచ్చే ఏడాది ఈద్ కి థియేటర్లో మోత మ్రోగించడం ఖాయం. హిందీతో పాటు..తెలుగు..తమిళ భాషల్లోనూ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో టైగర్ సంచలనాలు ఉత్తరాదితో పాటు దక్షిణాది అభిమానుల్లోనూ కొనసాగుతాయని తెలుస్తోంది. బాలీవుడ్ అంతా సౌత్ వైపు చూస్తున్న తరుణ మిదని చెప్పాల్సిన పనిలేదు.ఇప్పటికే అమీర్ 'ఖాన్ లాల్ సింగ్' చడ్డాని తెలుగులో రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. మెగాస్టార్ చిరంజీవి పేరును సమర్పకుడిగా వేసి మరి రిలీజ్ చేసారు. ఇక బాద్ షా షారుక్ ఖాన్ 'జవాన్' చిత్రాన్ని కోలీవుడ్ మేకర్ అట్లీతో తెరకెక్కిస్తున్నాడు. ఇంకా కోలీవుడ్ నటుల్ని సినిమాలో భాగం చేసారు. ఆ రకంగా సౌత్ మార్కెట్ ని గట్టిగానే టార్గెట్ చేసినట్లు కనిపిస్తుంది.మరోవైపు బాలీవుడ్ లెజెండరీ నటుడు అమితాబచ్చన్ సరైన పాత్రలు దొరికితే తెలుగు సినిమాలు చేయడానికి సిద్ధమని సంకేతాలు పంపేసారు. ఇప్పటికే 'సైరా నరసింహారెడ్డి' లో చిరంజీవి గురువు పాత్రలో బిగ్ బీ కనిపించిన సంగతి తెలిసిందే.2.0 తో అక్షయ్ కుమార్ సౌతక్ లో విలన్ గానూ ఎంట్రీ ఇచ్చేసారు . ఇంకా మరెంత మంది స్టార్స్ వెయిట్ చేస్తున్నారు.సౌత్ కంటెంట్ బాలీవుడ్ లో విజయ దుందుబీ మోగిస్తోంది. ఈ నేపథ్యంలో భాయ్ కూడా నేను సైతం సై అంటూ రంగంలోకి దిగేస్తున్నారు. సల్మాన్ కి టాలీవుడ్ తో ప్రత్యేకమైన అనుబంధం ఉంది. అందులోనూ మెగా ఫ్యామిలీతో బాండింగ్ గురించైతే చెప్పాల్సిన పనిలేదు . చిరంజీవి..రామ్ చరణ్ తో ఎంతో క్లోజ్ గా మూవ్ అవుతారు. ఈ నేపథ్యంలో టైగర్ -3 తెలుగు వెర్షన్ ప్రమోషన్ టైమ్ లో తండ్రితనయులు ఇద్దరు హడావుడి చేసినా ఆశ్చర్యపోనవసరం లేదు.

## ఆఫ్ఘనిస్తాన్‌కు షాకిచ్చిన ఐర్లాండ్.. సిరీస్ కైవసం




సీమర్లు మార్క్ అడైర్ (3/16), జాషువ లిటిల్ (2/14) రెచ్చిపోవడంతో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన నిర్ణయాత్మక ఐదో టీ20లో ఐర్లాండ్ 7 వికెట్ల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో) ఘన విజయం సాధించింది. తద్వారా 5 మ్యాచ్‌ల సిరీస్‌ను 3-2 తేడాతో కైవసం చేసుకుని పర్యాటక జట్టుకు భారీ షాకిచ్చింది.ఆఫ్ఘనిస్తాన్ స్కోర్ 15 ఓవర్లలో 95/5 వద్ద ఉండగా భారీ వర్షం కురువడంతో ఇన్నింగ్స్‌ను అంతటితో ఆపేసిన అంపైర్లు.. ఆ తర్వాత వర్షం కాస్త ఎడతెరిపినివ్వడంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఐర్లాండ్‌కు 7 ఓవర్లలో 56 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించారు. ఐర్లాండ్ 3 వికెట్లు కోల్పోయి మరో 2 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని చేరుకుంది. ఆఫ్ఘన్ ఇన్నింగ్స్‌లో ఉస్మాన్ ఘని (40 బంతుల్లో 44; 3 ఫోర్లు, 2 సిక్సర్లు) ఒక్కడే ఓ మోస్తరుగా రాణించాడు. ఛేదనలో ఐర్లాండ్ బ్యాటర్లు కూడా తడబడినప్పటికీ లక్ష్యం చిన్నది కావడంతో ఆడుతూ పాడుతూ విజయం సాధించారు.పాల్ స్టిర్లింగ్ (10 బంతుల్లో? 16), లోర్కన్ టక్కర్ (12 బంతుల్లో 14) రెండంకెల స్కోర్లు సాధించగా.. హ్యారీ టెక్టార్ (5 బంతుల్లో 9), జార్జ్ డాక్రెల్ (4 బంతుల్లో 7) జట్టును విజయతీరాలకు చేర్చారు. ఆఫ్ఘన్ బౌలర్లలో ముజీబ్ రెహ్మాన్ 2, రషీద్ ఖాన్ ఓ వికెట్ పడగొట్టారు. ఈ సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో ఐర్లాండ్ గెలుపొందగా.. ఆతర్వాత ఆఫ్ఘనిస్తాన్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచి సిరీస్‌ను డిసైడర్ దాకా తీసుకువచ్చింది.

## 19 నెలలు గ్యాప్ వచ్చినా.. ఏ మాత్రం తగ్గని జోరు

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్.. రీ ఎంట్రీలో అదరగొట్టాడు. దాదాపు 19 నెలల పాటు దూరంగా ఉన్న ఈ స్టార్ బాక్సర్ బుధవారం రాయపూర్‌లోని బల్బీర్ సింగ్ జునేజా స్టేడియంలో జరిగిన 'జంగిల్ రంబుల్' నాకౌట్ మ్యాచ్ జరిగింది. సూపర్ మిడిల్ వెయిట్ విభాగంలో ఘనా బాక్సర్ ఎలియాసు సుల్లీని.. విజేందర్ తన పంచ్ పవర్‌తో చిత్తు చేశాడు. కాగా విజేందర్‌కు ఇది 13వ బౌట్ విజయం. ఈ క్రమంలోనే ప్రొఫెషనల్ బాక్సింగ్ నాకౌట్‌లో 13-1తో తన రికార్డును మరింత మెరుగుపరుచుకున్నాడు.మ్యాచ్ అనంతరం విజేందర్ సింగ్ ఎమోషనల్ అయ్యాడు. "రాయపూర్ ప్రజలకు నా ధన్యవాదాలు. నా టీమ్‌తో కలిసి చత్తీస్‌ఘర్‌కు రావడం సంతోషంగా ఉంది. గత రెండేళ్ల నుంచి మేము ఎలాంటి బౌట్స్‌కు దిగలేదు. 19 నెలల విరామం తర్వాత కెరీర్‌ను విజయంతో ఆరంభించడం మంచి సూచకం. ఈ బ్రేక్ తర్వాత నేను తలపడిన ఘనా బాక్సర్ మీ దృష్టిలో అంత పేరున్న బాక్సర్ కాకపోవచ్చు. కానీ నాకు, టీమ్‌కు, నా సహాయ సిబ్బందికి అతని పంచ్ పవర్‌పై అవగాహన ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190